## అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**




రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ఇల్లు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ మండల కేంద్రాలలో, జిల్లా కేంద్రాలలో కలెక్టర్ కార్యాలయం వద్ద జరుగు ధర్నా కార్యక్రమాలను విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ పిలుపునిచ్చారు.స్థానిక మల్లయ్య లింగం భవన్ లో జిల్లా కార్యవర్గ సభ్యుల సమావేశం నగర కార్యదర్శి శ్రీరామ శ్రీనివాస రావుఅధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జంగాల అజయ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మేము అధికారంలోకి రాగానే పేదలకు ఉన్న స్థలాలు ఇస్తాము అని చెప్పి అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ ఊసే మరచారని ఆయన ఎద్దేవా చేశారు. గ్రామాల్లో పేదలకు మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు మంజూరు చేయాలని. ఇల్లు కట్టుకునే వారికి 5 లక్షల ఇవ్వాలని, అర్హులైన పేదలందరికీ పెన్షన్లు మంజూరు చేయాలని, దళితులకు సాగుభూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఆర్ వెంకట్రావు మాట్లాడుతూ కిట్కో ఇళ్లను లబ్ధిదారులకు అందజేయాలని, ఒంగోలులో ఉన్న అగ్రహారం భూములను పేదలకు పంచి పెట్టాలని అన్నారు. రాష్ట్రంలో నిర్మాణంలో నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నల్లూరి.మురళి, కే వీరారెడ్డి, ఆర్ కరుణానిధి, ఆర్. రామకృష్ణ , కె.సురేష్, కొత్తకోట వెంకటేశ్వర్లు, రావమ్మ, ఆర్ విజయ, లక్ష్మీ పాల్గొన్నారు.

## శివం శరణాలయంలో ఎమ్మార్వో జన్మదిన వేడుక

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**



సమాజానికి సేవ చేయటం లో ఎంతో సంతృప్తి లభిస్తుందని ఒంగోలు మండల రెవెన్యూ అధికారి పిన్నిక మధుసూదన్ రావు అన్నారు. మంగళవారం ఒంగోలు అన్నవరప్పాడు లోని శివం శరణాలయంలో మధుసూదన్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ముందుగా అక్కడి గంగా పార్వతి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో మధుసూదనరావు దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం శివం శరణాలయం నిర్వాహకులు గొల్లపూడి శ్రీహరి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకలలో మధుసూదన్ రావు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా అక్కడి అనాధ వృద్ధులకు మధుసూదన్ రావు దంపతులు పండ్లు, నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. అదేవిధంగా శరణాలయంలో ఉన్న వృద్ధులకు, మాతా శిశు వైద్యశాల రిమ్స్ మొదలైన ప్రదేశాలలో అనాధలు యాచకులు సుమారు 300 మందికి అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గొల్లపూడి శ్రీహరి మాట్లాడుతూ మధుసూదన్ రావు తాము ఏ సామాజిక సేవా కార్యక్రమం చేపట్టిన గత పది సంవత్సరాలుగా ఎంతో తోడ్పాటు ఇస్తున్నారని అన్నారు. మధుసూదన్ రావు దంపతులను ఆయన శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు మాగంటి శ్రీనివాసమూర్తి, సతీష్,కిరణ్,రాము తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు ఉత్పత్తులపై పెంచిన పన్ను రద్దు చేయాలని వినతి

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**



పొగకు ఉత్పత్తులపై విధించిన పన్నుపై మరో పన్నును తగ్గించమని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా నల్లరేగడి నేలల పొగాకు రైతుల సంక్షేమ సంఘం రైతులు కలిశారు. ఇప్పటికే పలుదఫాలుగా సహచర పార్లమెంట్ సభ్యులతో కలిసి కేంద్ర ఆర్దిక మంత్రి నిర్మలా సీతారామన్ ని కలిసి జరిగే నష్టాన్ని వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. సిగరెట్ల ఉత్పత్తి దారులతో పాటు,ఎగుమతి దారులు కేంద్ర మంత్రిత్వ శాఖ అధికారులను కలిసి జరిగే ఇబ్బందిని ఇప్పటికే వివరించడం జరిగిందన్నారు.ఈనెల 25నుంచి వేలం ప్రక్రియ ప్రారంభం అవుతుందని కర్నాటక పరిస్థితి చూస్తు మాకు ఆందోళన కలుగుతుందని రైతులు ఎం.పి. దృష్టికి తీసుకొచ్చారు. మళ్లీ ఢిల్లీ వెళ్లి సహచర పార్ల మెంట్ సభ్యులతో కలిసి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్ళి త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపినారు.

## గృహ నిర్మాణాలను పరిశీలించిన పీడీ

**ఉలవపాడు, మార్చి 17, ప్రభాతవార్త**



ఉలవపాడు లో ప్రభుత్వం మంజూరు చేసిన గృహ నిర్మాణాలను జిల్లా పీడీ శ్రీనివాస ప్రసాద్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడుతూ గృహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని తెలియజేశారు. మధ్యంతరంగా ఆగిపోయిన గృహ నిర్మాణ లబ్ధిదారులతో మాట్లాడి అవి కూడా పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉలవపాడు హౌసింగ్ ఏఈ గౌస్ భాష, వర్క్ ఇన్స్పెక్టర్ మురళి పాల్గొన్నారు.

## బాల బాలికలకు కూడా ఉచిత న్యాయ సహాయం

**ఒంగోలు, ప్రభాతవార్త**



పిల్లలకు న్యాయ సేవలు అనే అంశం మీద జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారు రూపొందించిన పథకాల్లో భాగంగా సంబంధిత జిల్లా అధికారులతో మంగళవారం ఒంగోలు పట్టణంలోని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యాలయంలో నిర్వహించారు. అధికారుల సమావేశంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ న్యాయమూర్తి షేక్ ఇబ్రహీం షరీఫ్ మాట్లాడుతూ ఉచిత న్యాయ సహాయం అనేది బలహీన వర్గాలకు మరియు స్త్రీలకు సంవత్సరం ఆదాయం మూడు లక్షల రూపాయలు లోపు ఉన్నవారికి వీరితో పాటు బాల బాలికలకు కూడా ఉచిత న్యాయ సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. ఈ విషయం మీద అధికారులు అవగాహన కల్పించుకొని సంబంధిత వర్గాలను లకు కూడా అవగాహన కలిగించాలని అన్నారు. ముఖ్యంగా న్యాయ సేవ అధికార సంస్థలు బాల్య వివాహాలు నిర్మూలన బాల కార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాయన్నారు. అదే విధంగా చదువు మధ్యలో మానేసిన పిల్లలను గుర్తించి వారు పాఠశాలకు తిరిగి వెళ్లే లాగా విద్యాశాఖ అధికారులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ అధికారులు ఎలిజిబెత్ విభిన్న ప్రతిభావంతుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సువార్త చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ దినేష్ సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## అప్లికేషన్ ఆఫ్ అడ్వాన్స్‌డే టూల్స్ ల్యాండ్ సర్వేపై వర్క్ షాపు

**వేటపాలెం, మార్చి 17, ప్రభాతవార్త**



సెయింట్ ఆన్స్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో అప్లికేషన్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ టూల్స్ ఇన్ ల్యాండ్ సర్వేపై వారం రోజుల వర్క్ షాపును ప్రారంభించినట్లు కళాశాల కార్యదర్శి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు తెలిపారు. కళాశాలలోని సివిల్ ఇంజనీరింగ్ విభాగం వారి ఆధ్వర్యంలో మంగళవారం నుండి వారం రోజుల పాటు బీటెక్ చదువుతున్న విద్యార్థులకు అప్లికేషన్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ టూల్స్ ఇన్ ల్యాండ్ సర్వేపై వర్క్ షాపును ప్రారంభించినట్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.జగదీష్‌బాబు తెలిపారు. ఈ వర్క్ షాపును విజయవాడకు చెందిన యునిక్ సర్వే సొల్యూషన్స్ సహకారంతో టి.ప్రేమ్ బాబు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ టి.కిరణ్ కుమార్ తెలిపారు. ఈ వర్క్ షాపులో అధునాతన ల్యాండ్ సర్వే టూల్స్ ఆయన టోటల్ స్టేషన్, ట్రింబుల్, జియోమాక్స్, డీజీపీఎస్ పరికరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించి వాటిపై శిక్షణ ఇస్తారని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ ఈ వర్క్ షాపును ప్రారంభిస్తూ సివిల్ ఇంజనీరింగ్ ప్రపంచంలో ల్యాండ్ సర్వే ఎంతో ప్రాముఖ్యత వహిస్తుందని, విద్యార్థులు సర్వే టూల్స్‌పై అవగాహన పెంపొందించుకుని దీనిపై దృష్టి పెట్టి నేర్చుకున్నట్లయితే విద్యార్థులు ఉన్నత ఉద్యోగ అవకాశాలు పొంద వచ్చని తెలిపారు. ఈ వర్క్ షాపు ప్రారంభోత్సవ సభలో డాక్టర్ సి.సుబ్బారావు, డైరక్టర్ వనమా దొర నాగ సాయి నాథ్, డైరక్టర్ సివిల్ ఇంజనీరింగ్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రకాశం

తెలుగు జాతీయ దినపత్రిక వార్త



## మధ్యాహ్న భోజనం అమలు తీరును పరిశీలించిన ఎమ్మెల్యే

**చీరాల, మార్చి 17, ప్రభాతవార్త**



చీరాల ఎన్ఆర్‌పీఎం బాయ్స్ హైస్కూల్లో మధ్యాహ్నం భోజన పథకం అమలు తీరును ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. అలాగే విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. భోజనం మెనూ రుచికరంగా నాణ్యతయుతంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా హెడ్ మాస్టర్ సాల్మన్ రాజు, టీచర్లను ఎమ్మెల్యే అభినందించారు.

## పలు ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల

**ఒంగోలు, ప్రభాతవార్త**

ఒంగోలు నగరంలో 7వ డివిజన్ కమ్మపాలెం హిందూ స్మశానం నందు 52 లక్షలతో నిర్మించిన ప్రహరి గోడ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌లు పాల్గొని ప్రారంభించారు. అదే విధంగా రూ.31.85 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు. రూ.39.75 లక్షలతో నిర్మించనున్న దశరాజుపల్లి రోడ్డు నుండి కరవది డొంక వరకు సీసీ డ్రైన్, సీసీ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని శంకుస్థాపన చేశారు. రూ.43 లక్షలతో నిర్మించనున్న దశరాజుపల్లి రోడ్డు నుండి 60 అడుగుల రోడ్డు వరకు సీసీ రోడ్డు, సీసీ డ్రైవన్ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాసులు, ఎమ్మెల్యే దామచర్ల



జనార్ధన్‌లు పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, ఏఎంసీ చైర్మన్ రాచగర్ల వెంకటరావు,



శ్రీతాత ప్రసాద్, ఆత్మకూరు బ్రహ్మయ్య, కుప్పా రంగసాయి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పక్కా గృహాలను లబ్దిదారులు త్వరగా నిర్మించుకోవాలి

**చీరాల, మార్చి 17, ప్రభాతవార్త**

ప్రభుత్వం మంజూరు చేసిన పక్కా గృహాలను లబ్దిదారులు త్వరగా నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. వేట పాలెం మండలం చేనేతపురి గ్రామాన్ని కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. పక్కాగృహాలను త్వరగా పూర్తి చేసుకోవాలని కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వమే నిధులు ఇస్తున్నప్పటికి లబ్దిదారులు నిర్మాణాలలో జాప్యంపై ఆరా తీశారు. ఉగాది నాటికి రెండున్నర లక్ష గృహ ప్రవేశాలు జరపాలని రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనలు లబ్దిదారులు గుర్తించాలన్నారు. జిల్లాలో 6,481 పక్కా గృహాలు నిర్మాణం పూర్తి చేసి గృహ ప్రవేశాలు చేయాలని ప్రభుత్వం సూచించిందన్నారు. జిల్లాలో గృహ నిర్మాణాలు పురోగతి లేకపోవడంప ఆయన క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు. లబ్దిదారులతోనూ ఆయన మాట్లాడారు. నిర్మాణాలలో జరుగుతున్న జాప్యంపై లబ్దిదారులను



వివరాలు అడిగి తెలుసుకున్నారు. వేటపాలెం మండలం చేనేతపురి గ్రామంలో 254 గృహాలను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఇప్పటి వరకు 181 గృహాలు నిర్మాణం మాత్రమే పూర్తి కాగా, మిగిలిన వివిధ దశల్లో నిర్మా ణాలు నిలిచిపోవడంపై పరిశీలించారు. చేనేతపురి



గ్రామంలో అర్థాంతరంగా నిలిచిన గృహ నిర్మాణాలలబ్దిదారులతో కలెక్టర్ స్వయంగా మాట్లాడారు. దేశాయిపేటకు చెందిన పి.లక్ష్మి రమాదేవికి గత కొంత కాలం క్రితం పక్కాగృహాన్ని ప్రభుత్వం మంజూరు చేయగా స్లాబ్ దశ వరకు ఆమె నిర్మించిన గృహాన్ని పరిశీలించారు. ఇప్పటి వరకు రూ.1.10 లక్షల నగదు ఇచ్చినప్పటికి పూర్తి చేయకపోవడంపై ఆరా తీశారు. తాగునీటి సౌకర్యం కల్పిస్తే మరి కొంత మంది ఇక్కడ నివాసం ఉంటారని ఆయన దృష్టికి తెచ్చారు. స్పందించిన కలెక్టర్ తక్షణమే ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను పిలిపించి మట్లాడారు. పైపు లైన్లు దెబ్బతినడం ద్వారానే నీళ్ల రావడం లేదని సంబంధిత ఏఈ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. తక్షణమే పైపులైన్లు మరమ్మత్తులు చేసి నీరు సరఫరా చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయన వెంట ఆర్డీఓ టి.చంద్రశేఖర్, గృహ నిర్మాణ శాఖ పీడీ వెంకటేశ్వరరావు, డీఈ, ఏఈలు, తహసీల్దార్, తదితరులు ఉన్నారు.

## ఫోక్సో కేసులో నిందితుడికి 10 ఏళ్లు కఠిన కారాగార శిక్ష

### - రూ.5వేలు జరిమాన

**చీరాల, మార్చి 17, ప్రభాతవార్త**



మహిళలు, చిన్నారులపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ హెచ్చరించారు. బాపట్ల జిల్లా చీరాల రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలో 2025 సంవత్సరంలో 7 సంవత్సరాల వయస్సు గల మైనర్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన నిందితుడికి ఒంగోలు ఫోక్సో కోర్టు న్యాయమూర్తి కే.శైలజ 10 సంవత్సరాలు కఠిన కారాగా శిక్ష, రూ.5వేలు నగదు జరిమాన విధిస్తూ మంగళవారం తీర్పు వెలువరించారు. రాష్ట్ర ప్రభుత్వంవారు బాధిత మైనర్ బాలికకు రూ.75వేలు నగదు పరిహారం కింద చెల్లింపు చేయాలని తీర్పులో వెలువరించారు. వివరాల్లోకి వెళ్తే.. అక్కాయపాలెం పంచాయతీ చీరాల ఇంజనీరింగ్ కాలేజీ వెనుక ఉన్న జంగిలి కోటేశ్వరరావు కాలనీకి చెందిన 7 సంవత్సరాల మైనర్ బాలిక ఎంపీపీ స్కూల్‌లో మూడవ తరగతి చదువుతున్నట్లు అదే కాలనీకి చెందిన నిందితుడు బిట్ల అలియాస్ పిట్ల సూరిబాబు(45) అనే అతను, మైనర్ బలికను అదే కాలనీలో నిర్మాణంలో ఉన్న ఒక డాబా ఇంటిలోనికి తీసుకొని వెళ్లి, బాలికపై అఘాయిత్యానికి పాల్పడినట్లు, అనంతరం బాలిక జరిగిన విషయాన్ని తన తల్లిదండ్రులకు తెలుపగా, బాలిక తల్లి చెలంచ్ల మరియమ్మ ఇచ్చినఫిర్యాదు మేరకు చీరాల రూరల్ ఎస్సై ఏ.చంద్రశేఖర్ కేసు నమోదు చేశారు. వెంటనే చీరాల డీఎస్పీ ఎండి మొయిన్ దర్యాప్తు ప్రారంభించి మైనర్ బాలిక ఫిర్యాదు దారు, ఇతర సాక్షులను విచారించి, వారి వాంగ్మూలాలు నమోదు చేశారు. నేర స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, నిందితుడిపై మోపబడిన అభియోగాన్ని తగిన సాక్ష్యాధారాలతో నిరూపించి అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించారు. నేర స్థలం బాధితురాలు, నిందితుడి వద్ద సేకరించిన భౌతిక సాక్ష్యాలను నిపుణుల పరిశీలనకు పంపించారు. నిపుణుల నివేదికలను ఇతర సాక్ష్యాలతో కలిసి సంబంధిత కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. సదరు కేసు ఒంగోలు స్పెషల్ కోర్టు, ఫోక్సో కోర్టులో విచారణకు రాగా, బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ స్వీయ పర్యవేక్షణలో చీరాల డీఎస్పీ మొయిన్, చీరాల రూరల్ సీఐ పి.శేషగిరిరావు, చీరాల రూరల్ పోలీసు స్టేషన్ ఎస్సై చంద్రశేఖర్, కోర్టు కానిస్టేబుల్ షేక్ కరి ముల్లా సాక్షులు నిర్భయంగా సాక్ష్యం చెప్పే విధంగా తర్ఫీదు ఇచ్చి, సమయానికి కోర్టులు మాజరు పరిచారు. స్పెషల్ పీపీ గొట్టిపాటి శ్రీనివాసరావు కోర్టులో వాదించి నిందితుడిపై మోపబడిన నేరాన్ని తగిన సాక్ష్యాలతో నిరూపించారు. ఒంగోలు స్పెషల్ ఫోక్సో కోర్టు న్యాయమూర్తి కే.శైలజ సాక్షులు తెలిపిన వాంగ్మూలాలు, దర్యాప్తు అధికార సేకరించిన భౌతిక ఆధారాలను పరిగణ లోకి తీసుకుని నిందితునికి 2026 మార్చి 17న మంగళవారం 10 సంవత్సరాలు కఠినకారాగార శిక్ష, రూ.5వేలు నగదు జరిమాన విధిస్తూ మంగళ వారం తీర్పు వెలువరించారు. రాష్ట్ర ప్రభుత్వం వారు బాధిత మైనర్ బాలికకు రూ.75వేలు నగదును పరిహారం క్రింద చెల్లింపు చేయాలని తీర్పులో వెలువరించారు. కేసుదర్యాప్తును వేగవంతంగా నిర్వహించి, ముద్దాయిని అరెస్టుచేసి భౌతిక సాక్ష్యాలను కోర్టుకు సమర్పించి సమర్ధవంతంగా ట్రయల్ మానిటరింగ్ నిర్వహించి నిందితుడికి జైలు శిక్ష పడేలా చర్యలు తీసుకున్న పోలీసు అధికారులు, కోర్టు మానిటరింగ్ సిబ్బంది, పీపీ గొట్టిపాటి శ్రీనివాసావులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## పోలీసుశాఖ లీగల్ అడ్వైజర్‌గా రవీంద్రనాథ్

**ఒంగోలు, ప్రభాతవార్త**



పోలీసుశాఖ లీగల్ అడ్వైజర్‌గా న్యాయవాది రాయపాటి రవీంద్ర నాథ్‌ను నియమిస్తూ రాష్ట్ర హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కుమార్ విశ్వజిత్ సోమవా రం ఉత్వర్వులు జారీచేశారు. ఈ సంద ర్భంగా రవీంద్రనాథ్ మాట్లాడుతూ తనను లీగల్ అడ్వైజర్‌గా నియమించేందుకు సహకరించిన ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ చూపిన వేటపాలెం మండల విద్యార్థినులు

**వేటపాలెం, మార్చి 17, ప్రభాతవార్త**




జాతీయ సైన్స్ దినోత్సవం- విజ్ఞాన వారోత్సవాలు 2026 లో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ కార్లాయయ ఆవరణలోని ఎక్స్టెన్షన్ ట్రైనింగ్ సెంటర్ నందు బాపట్ల జిల్లా స్థాయి సైన్స్ సెమినార్, క్విజ్, పోస్టర్ ప్రజెంటేషన్, ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థినీ జి.నవ్య జ్యోతి ఫ్యాన్సీ డ్రెస్ విభాగంలో ద్వితీయ స్థానం, దేశాయిపేట హైస్కూల్ విద్యార్థినీ గాయత్రి సెమినార్ విభాగంలో తృతీయ స్థానం పొందినట్లు ఎంఈఓలు కే.శ్రీనివాసరావు, ఐ.పురుషోత్తంలు తెలియజేశారు. వీరికి జిల్లా సైన్స్ ఆఫీసర్ మహ్మద్ సాదిక్ మెమోంటో సర్టిఫికేట్లు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా డీఈఓ డి.శ్రీనివాస్ సింగ్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు దేవరకొండ సరోజిని, డి.విజయ లక్ష్మీ, గైడ్ టీచర్లు మీరా గురుమని, ఎస్‌జే శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






ఒంగోలు నగరపాలక సంస్థ వారు మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన చేసిన కౌన్సిల్ సభ్యుల వీడ్కోలు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్, సంతనూతలపాడు శాసనసభ్యులు బి.న్ విజయ్ కుమార్, మేయర్ గంగాడ సుజాత, కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

## ఉద్యోగంలో ఒకరు.. విధుల్లో మరొకరు

**ఒంగోలు, ప్రభాతవార్త**

విద్యుత్ శాఖలో పేరుకు ఒకరు.. విధులకు మరొకరు అన్నట్లుగా కొందరి సిబ్బంది తీరు కనిపిస్తుంది. అంతరాయం లేకుండా విద్యుత్ అందించాలన్న ప్రభుత్వ లక్ష్యం కొందరి సిబ్బందికి ఆసరాగా మారింది. కొందరు లైన్‌మెన్‌లు తమ స్థానంలో కనీస వేతనానికి యువకులను నియమించుకుని వారితో పనులు చక్కబెట్టిస్తున్నారు. విద్యుత్ స్తంభం ఎక్కాలన్నా, తీగలు కదిలియాలన్న, ఫీజులు వేయాలన్న, రైతుల మోటారు బాగు చేయాలన్నా సిబ్బంది బదులుగా స్థానికంగా నియమించుకున్న యువకులే వెళ్తున్నారు. లైన్‌మెన్‌లు, జూనియర్ లైన్‌మెన్‌ల విధులను వారే చక్కబెట్టేస్తున్నారు. కొన్నేళ్లుగా జిల్లాలో ఈ తంతు సాగుతున్న ఉన్నతాధికారులు ఎవ్వరు స్పందించడం లేదు. ఈ యువకులు పనులు చేసి పెడుతుండడంతో అసలు విద్యుత్ అధికారులెవ్వరో ప్రజాప్రతినిధులు సైతం తెలియని పరిస్థితి నెలకొంది. నెలలో 20రోజులకు పైగా ఏఈలు హాజరవుతున్నా క్రింది స్థాయి అధికారులు, సిబ్బంది మాత్రం నెలలు తరబడి విధులను నిర్లక్ష్యం చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. జిల్లాలోని అనేక మండలాల్లో లైన్‌మెన్‌లు విధులకు హాజరు కాకుండా యువకులతో పనులు చేయిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇదే విషయమై రైతులు స్థానికులు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసిన చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఏడాది కిందట గ్రోత్ సెంటర్ వద్ద ఓ లైన్‌మెన్ పెట్టుకున్న యువకుడు స్తంభం ఎక్కి కరెంటు షాక్ తగిలి కింద పడినట్లు సమాచారం. ఆ యువకుడికి 70శాతం ఒళ్లు కాలింది. అయితే ఉన్నతాధికారులు ఎవరు పట్టించుకున్న దాఖాలాలు లేవు. ఇలాంటి సంఘటనలు జిల్లాలో కొక్కోలు. కొందరి యువకులకు రూ.10వేల నుంచి రూ.15వేల వరకు వేతనం ఇస్తూ లైన్‌మెన్‌లు ఒప్పందం కుదుర్చుకున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. జిల్లాలోని చాలా గ్రామాల్లో విద్యుత్ సిబ్బంది స్థానిక యువకులతో పని చేయిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అయితే భవిష్యత్తులో ఉద్యోగం రెగ్యులర్ అవుతుందని ఆశ పెట్టి వారితో వెట్టిచాకిరి చేయిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. గ్రామాల్లో విద్యుత్ సిబ్బంది నియమించుకున్న యువకులు తమ చేతివాటాన్ని ప్రదర్శిస్తున్నారు. ఏ చిన్న సమస్య పరిష్కరించాలన్న డబ్బులు ఇవ్వనిదే చేయడం లేదని రైతులు, గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. లైన్‌మెన్ ఇచ్చే కనీస వేతనం ఎలా సరిపోతుందంటూ వసూళ్లు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయంపై సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసిన ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని పలువురు అంటున్నారు. దీంతో వేలకు వేలు డబ్బులు ఇచ్చి పనులు చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని రైతులు వాపోతున్నారు. విధులకు రానిసిబ్బంది ఉన్నతాధికారులకు మామూళ్లు ముట్టచెప్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఒక లైన్‌మెన్ ఇద్దరు ముగ్గురిని ఎంపిక చేసుకున్నట్లు తెలిసింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఆ యువకులకు న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు.

## నాగభైరవకు కళారత్న పురస్కారం

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**



రాష్ట్రప్రభుత్వం ఉగాది సందర్భంగా ఇచ్చే పురస్కారాలలో ప్రకాశం జిల్లాకు, మన ఒంగోలుకు చెందిన డాక్టర్ నాగభైరవ ఆది నారాయణకి "కళా రత్న" పురస్కారం ఇస్తున్నట్టు ప్రకటించారు. ప్రభుత్వం నుండి కళారత్న పురస్కారం పొందిన నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షులు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ ని నరసం గౌరవాధ్యక్షురాలు తేళ్ల అరుణ, కళామిత్ర మండలి (తెలుగు లోగిలి) జాతీయ అధ్యక్షులు డా నూనె అంకమ్మరావు, శ్రీ కృష్ణ దేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సమితి అధ్యక్షుడు కుర్రా ప్రసాద్ బాబు,మిడసల మల్లిఖార్జునరావు కోవెలకుంట్ల బాలకోటయ్య, యు.వి.రత్నం, గుంటూరు సత్యనారాయణ, ఒరుగంటి ప్రసాద్, నరసం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింహాద్రి జ్యోతిర్మయి తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# అధికారుల అనుమతి లేకుండానే గడువు ముగిసిందని మందులను బయటకు తరలించిన ఫార్మసిస్టు

**- దోర్నాల ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో అనుమానస్పద చర్యలు**






**పెద్దదోర్నాల, మార్చి 17, ప్రభాతవార్త**
పెద్దదోర్నాల ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఫార్మాసిస్టు నిబంధనలు ఉల్లంఘించి గడువు ముగిసిన, గడువు ఉన్న మందులను, సిరప్‌లను బయటకు తరలించడం నిర్లక్ష్యానికి నిలువుటద్దం పడుతుంది. గడువు ముగిసిన లేదా గడువు సమీపిస్తున్న మందులను లేదా సిరప్‌లను నిబంధనల ప్రకారం ముందుగా రిజిస్టర్లో నమోదు చేసి సంబంధిత ఉన్నత అధికారుల అనుమతి తీసుకున్న తర్వాత మాత్రమే బయటకి జిల్లా కేంద్రానికి తరలించారు. లేదా విధి విధానాల ప్రకారం అధికారుల అనుమతితో ఎక్స్పైర్ అయిన మందులను కాల్చి ధ్వంసం చేయాలి. అయితే ఈ హాస్పిటల్‌లో పని చేస్తున్న ఫార్మాసిస్ట్ ఈ నిబంధనలను పక్కనపెట్టి అధికారుల అనుమతి లేకుండానే బయో వాహనంలో వేసి పంపాడు. ఈ వ్యవహారం వెలుగులోకి రావడంతో ఆసుపత్రి వర్గాలు నివ్వెరపోయారు. కొన్ని టాబ్లెట్లుకు అయితే ఇంకా 15 రోజులు గడువున్నప్పటికి వెనక్కి పంపడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ఇదిలా ఉంటే గడువు ముగిసిన మందులను కూడా నియమాల ప్రకారం ముందుగా ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేయాలి. ఆ రిజిస్టర్‌లో అధికారి సంతకం చేసి అనుమతి ఇచ్చాక జిల్లా కేంద్రానికి పంపాలి లేదా నిబంధనల ప్రకారం కాల్చి ధ్వంసం చేయాలి. ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో మందులు ఎక్స్పైర్ అయాయి అంటే రోగులకు పంపిణీ జరగలేదా ? లేదా నిర్లక్ష్యంగా నిల్వ ఉంచారా ? అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మందుల ఎక్స్పైర్ డేట్‌కు ముందుగానే అవసరమైన సబ్ సెంటర్లకు పంపిణీ చేసి సద్వినియోగం చేయవచ్చు కదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేసి కొనుగోలు చేసే విలువైన మందుల వినియోగంపై అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇలా జరుగుతుంటే ప్రభుత్వ ఆస్తి వృధా కావడంతో పాటు రోగులకు అందాల్సిన మందులు కూడా అందకుండా పోతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై వైద్యాధికారులను అడిగినందుకు వెళ్లగా అందుబాటులో లేరు. ఫార్మాసిస్ట్ పిచ్చిరెడ్డిని గడువు ముగిసిన మందులను వెనక్కి పంపుతున్నానని, కొన్ని ట్యాబ్లెట్లకు మరో 15 రోజులు గడువున్నప్పటికీ జిల్లా కేంద్రానికి వెనక్కి పంపుతున్నానని వివరించారు. అధికారుల అనుమతి అవసరం లేదన్నారు.

## మానసిక దివ్యాంగులకు మానవత్వంతో అండగా నిలవాలి

**- యర్రగొండపాలెం ప్రెస్ క్లబ్ పిలుపు**



**యర్రగొండపాలెం, మార్చి 17, ప్రభాతవార్త**
పరిస్థితుల ప్రభావంతో అందరు ఉన్న అనాధలుగా మారి మతి స్థిమితం సరిగా లేక ఆశ్రమాలలో జీవితం గడుపుతున్న, మానసిక దివ్యాంగుల పట్ల మానవత్వంతో అండగా నిలవాలని ప్రెస్ క్లబ్ అసోసియేషన్ అభిలాషించింది. మంగళవారం స్థానిక సన్ జో మానసిక వికలాంగుల కేంద్రంలో 25 మంది దివ్యాంగులకు ప్రెస్ క్లబ్ యాగంటి గంగయ్య భోజన వసతి కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి వివిధ కారణాల వల్ల అభాగ్యులుగా మారి, దాతల దాతృత్వంతో బతుకుజీవుడా అంటూ జీవితం వెళ్ళదీస్తూ ఆశ్రమంలో జీవిస్తున్న వారికి,తమ వంతుగా సహాయం అందించి ఆత్మీయబంధ నమ్మకం కలిగించాలని అన్నారు. నిత్యం జన్మదిన వేడుకలు, ఇతర ఆడంబర వృధా ఖర్చులు చేయడం కన్నా ఆకలి ప్రేగుల ఎదుట అన్నం మెతుకై మేమున్నామనే భరోసా కల్పిద్దామన్నారు. ప్రెస్ క్లబ్ అసోసియేషన్ తమ హక్కుల కోసం పోరాడటమే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొంటుందని,యువకులు సేవా కార్యక్రమాల లో చురుకుగా పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు గౌరవ అధ్యక్షులు నంద్యాల పార్థసారధి, మరో గౌరవ అధ్యక్షులు సయ్యద్ షాబీర్ హుస్సేన్(సర్దార్) అధ్యక్షులు కాకర్ల కోటయ్య,ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, ఉపాధ్యక్షులు కాకర్ల కోటయ్య,ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్,ఉపాధ్యక్షులు ఎస్కే షరీఫ్, సహాయ కార్యదర్శులు చేకూరి చంద్రశేఖర్,బొర్రారెడ్డి, కే.లాలు, కోశాధికారి పొట్టి రవికుమార్, సుభాష్, మీడియా ఇన్‌చార్జి రమేష్, షమి ఉల్లా తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కమీషన్ చైర్మన్‌ని కలిసిన దళిత నాయకులు



**యర్రగొండపాలెం, మార్చి 17, ప్రభాతవార్త**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమీషన్ చైర్మన్ కొత్తపల్లి శ్యామ్యూల్ జవహర్‌ని, కమీషన్ సభ్యులు డాక్టర్ పాకనాటి గౌతమ్ రాజ్, శ్రీపతిలను విజయవాడలోని వారి కార్యాలయంలో యర్రగొండపాలెం నుంచి వెళ్లిన బాధితులు మర్యాదపూర్వకంగా కలిశారు. దళిత నాయకుడు మెడబలిమి అచ్చుతరావు చైర్మన్‌ను శాలువాతో సత్కరించి పూల గుచ్చం అందజేశారు. అనంతరం యర్రగొండపాలెం నియోజకవర్గంలో బడుగు, బలహీన వర్గాలకు చెందిన భూములపై జరుగుతున్న అన్యాయాలపై చైర్మన్ జవహర్‌కు సుదీర్ఘంగా వివరించారు. 2018లో అప్పటి ఎమ్మెల్యే పాలపర్తి డేవిడ్‌రాజు సూచన మేరకు, పేద ప్రజల ఇళ్ల స్థలాల కోసం మిల్లంపల్లి ఇలాఖాలోని చంద్రన్న మోడల్ కాలనీకి సుమారు 25 లక్షల రూపాయల వ్యయంతో కొండబోడు భూమిని చదువును చేశామని, అయితే ఇంత వరకు దానికి సంబంధించిన బిల్లులు చెల్లించలేదని బాధితులు చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. యర్రగొండపాలెంలోని సేర్వే నంబర్లు 96,105, 106, 26లో ఉన్న తమ సొంత భూమిని కొంత మంది అగ్రవర్ణాల వారు అక్రమంగా ఆక్రమించుకున్నారని, తమను కనీసం భూమిలోకి కూడా దిగనీయడం లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ మేరకు పూర్తి వివరాలతో కూడిన అర్జీని ఎస్సీ కమీషన్ చైర్మన్‌కు అందజేశారు. సామాన్యులకు జరుగుతున్న ఈ అన్యాయంపై స్పందించి విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని వారు కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన చైర్మన్, సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## గ్రామాల్లో రైతన్న మీ కోసం



**వెలిగండ్ల, మార్చి 17, ప్రభాతవార్త**
రైతన్న మీ కోసం వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాడు మండల పార్టీ అధ్యక్షులుకేలం ఇంద్రభూపాల్‌రెడ్డి పందువనాగులవరం, గుడిపాటివల్లి గ్రామంలో అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ లబ్దిదారుల గృహాలను దర్శించి వారికి ప్రభుత్వం తరుపున అందుతున్న పలు సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం లబ్దిదారులతో సమావేశం ఏర్పరిచి రైతును రాజును చేయడానికి ముఖ్యమంత్రి సూచించినటువంటి నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతు అను ఐదు ప్రధాన దిశల్లో ప్రభుత్వం కార్యచరణ అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, నియోజకవర్గం రైతు అధ్యక్షులు అక్కి శ్రీనివాసులు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, మండల రైతు అధ్యక్షులు కేసరి రమణ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు గాజుల వెంకటేశ్వర్లు, తుమ్మ వెంకటరత్నం, ముక్కు శ్రీనివాసులు, వెన్న రమణారెడ్డి, కట్టుకురీ మర్సాహెబ్, కల్లు వెంకటేశ్వర్లు, వెలిగండ్ల మండల వ్యవసాయాధికారి టి.శిల్ప, ఏఈఓ ఎన్.పుల్లయ్య, వీఏఏ కేవీ బ్రహ్మం, కే.స్టీఫెన్, ఏహెచ్ఏ డి.అఖిల, ఎన్.వెంకటేశ్వర్లు, గ్రామ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## రైతుల చెంతకు డ్రిప్ ఆటోమేషన్



**దర్శి, మార్చి 17, ప్రభాతవార్త**
దర్శి మండలంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో మంగళవారం రైతులకు డ్రిప్ ఇరిగేషన్ ఆటోమేటెడ్ యంత్రాల పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డిపార్టుమెంట్ ఆఫ్ ఆర్టికల్చర్, తాడేపల్లి ఆంధ్రప్రదేశ్ నుండి సీహెచ్ పుల్లారెడ్డి ప్రకాశం జిల్లా ఏపీఎంఐపీ ప్రాజెక్టు డైరక్టర్ సీహెచ్ శ్రీనివాసులు అండ్ మార్కాపురం జిల్లా ఏపీఎంఐపీ ప్రాజెక్టు డైరక్టర్ పి.జెనమ్మ ప్రకాశం ఇజల్లా ఉద్యాన అధికారి వైఎంఎస్‌వీఎస్ గోపిచంద్‌పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఫ్రోగ్రామ్ కోఆర్డినేటర్, కృషి విజ్ఞాన కేంద్రం దర్శి జి.రమేష్, సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్, ఉద్యాన పరిశోధన స్థానం దర్శి ఠాగూర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిది



**మార్టూరు, మార్చి 17, ప్రభాతవార్త**
నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి నిలుస్తుందని పలువురు టీడీపీ నాయకులు పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సిఫార్సుతో యద్దనపూడి మండలం పూనూరు గ్రామానికి చెందిన గోదాసి రాజ్యలక్ష్మికి అత్యవసర చికిత్స కొరకు ఎల్ఓసీ ద్వారా రూ.6లక్షలు మంజూరైంది. ఈ నగదను బాధితులకు స్థానిక పార్టీ కార్యాలయంలో టీడీపీ నాయకులు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్టీ కోసం కష్టపడిన వారికి స్థానం ఉంటుంది

**- రాబోయే రోజుల్లో బూచేపల్లి శివ పైస్థానంలో ఉంటాడు**

**- మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి**




**దర్శి, మార్చి 17, ప్రభాతవార్త**
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన వారికి మంచి స్థానం ఉంటుందని కష్టకాలంలో పార్టీని నమ్ముకున్న వారికి సముచిత స్థానం ఉంటుందని దర్శి ఎమ్మెల్యే, వైసీపీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి కూడా రేపొద్దున యువకుడు ఉత్సాహవంతుడు అన్ని రకాలుగా తోడుగా ఉంటూ కార్యక్రమాలు చేస్తా ఉన్నాడు. పార్టీకి గట్టిగా నిలబడతా ఉన్నాడు, రాబోయే రోజుల్లో దేవుడు ఆశీర్వదిస్తే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిని కూడా పై స్థానంలో పెట్టే బాధ్యత నాది అని మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా తాడేపల్లిలో కార్యకర్తల సమావేశం సందర్భంగా సీఎం జగనన్నని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిలు కలిశారు.

# యువత భవితకు కూటమి భరోసా

**- ఉద్యోగ ఉపాధి కల్పనే ధ్యేయంగా ముందడుగు - డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ హామీ**




**దర్శి, మార్చి 17, ప్రభాతవార్త**
దర్శి పట్టణంలో మంగళవారం ఎంపీడీవో కార్యాలయం నందు నిర్వహించిన జాబ్ మేళాలో పాల్గొన్న దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, మెప్మా పీడీ ఆనంద్ సత్యపాల్, టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, కన్సల్టెన్సీ శ్రీనివాస్‌రెడ్డి, దర్శి మెప్మా అధికారి కే.రఘు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాబ్ మేళాలో యువతని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ మన ప్రభుత్వం యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్తుందని,మనముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి రాష్ట్రంగా తీర్చిదిద్దే లక్ష్యంగా ఈ 20 నెలల పాలన సాగింది. మొదటి సారి నా సొంత నిధులతో దాదాపు 2000 మందికి జాబ్ మేళాలు నిర్వహించి 500 మందికి పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించాం. ఈ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి నిరుద్యోగ యువతీ, యువకులు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, దర్శి మండల టీడీపీ అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు, తాళ్లూరు మండల టీడీపీ అధ్యక్షులు మేడగం వెంకటేశ్వరరెడ్డి, నియోజకవర్గంలోని వివిధ హోదాలో ఉన్న టీడీపీ నాయకులు, కూటమి శ్రేణులు ఉన్నారు.

# అక్రమ విద్యుత్‌పై విజిలెన్స్ తనిఖీలు

**- దర్శి విద్యుత్‌శాఖ ఈఈ పాలగిరి శ్రీనివాసులు**

**- ఒంగోలు విద్యుత్ శాఖ ఈఈ టి.హైమావతి**



**ముండ్లమూరు, మార్చి 17, ప్రభాతవార్త**
అక్రమ విద్యుత్ వాడకంపైవిద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారులు మంగళవారం ముండ్లమూరు మండల పరిధిలో బృందాలుగా విస్తృత తనిఖీలు చేపట్టి అనేక రకాల కేసులు నమోదు చేయడమే కాకుండా అపరాధ నుసుము వేసినట్లు ఒంగోలు విజిలెన్స్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ టి.హైమావతి తెలిపారు. 11 మంది అధికారులు, 62మంది సిబ్బంది, 35బృందాలుగా ఏర్పడి మండలంలో విద్యుత్ సర్వీసులు తనిఖీ చేశారు. మీటర్లు ఉండి విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న 7 గురికి 63 వేలు అనుమతి కన్నా అధిక కేటగిరిలో విద్యుత్ వాడుకుంటున్న 6గురికి 66 వేలు అనుమతించిన లోడు కంటే అదనంగా విద్యుత్ వాడుతున్న 22 మందికి రూ.2లక్షల 44 వేలు , బిల్లింగ్ తప్పిదాలు నలుగురికి రూ.20వేలు మొత్తం 52 మందికి 4 లక్షల 16 వేలు అపరాధ రుసుము విధించినట్లు తెలిపారు. విద్యుత్ తనిఖీలు విద్యుత్ చట్టంకు లోబడి ఉంటాయన్నారు. విద్యుత్ చౌర్యంపై ఫిర్యాదులను 9440812358, 9440812359 నంబర్ల ద్వారా పూర్తి సమాచారాన్ని నేరుగా గాని వాట్సప్ ద్వారా గాని తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ పి.శ్రీనివాసులు, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ పి.రవికుమార్, విజిలెన్స్ డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ కే.వెంకటేశ్వర్లు, గన్నా నారాయణ, అలాగే దర్శి డివిజన్ లోని అసిస్టెంట్ ఇంజనీర్లు, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పసుపుగల్లులో రైతన్న మీ కోసం



**ముండ్లమూరు, మార్చి 17, ప్రభాతవార్త**
ముండ్లమూరు మండలంలోని పసుపుగల్లు గ్రామంలో రైతన్న మీ కోసం వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరక్టర్ మైక్రో ఇరిగేషన్, మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ నీటి భద్రత కింద ప్రభుత్వం 90శాతం సబ్సిడీపై బిందు సేద్యం పథకం అమలు చేస్తుందని, అదే విధంగా రైతులు స్ప్రింక్లర్ల ఇరిగేషన్ పథకాన్ని కూడా ఉపయోగించుకోవాలన్నారు. అవసరమైన రైతులు డ్రిప్ ఇరిగేషన్ కోసం సంబంధిత రైతు సేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అదే విధంగా జిల్లా ఉద్యానవన శాఖ అధికారి గోపిచంద్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి తిరుమలరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి అందజేసిన గొట్టిపాటి లక్ష్మీ

**- రూ.53,72,930 ల చెక్కులు పంపిణీ**



**దర్శి, మార్చి 17, ప్రభాతవార్త**
మంగళవారం దర్శి పట్టణం,టీడీపీ కార్యాలయం నందు నియోజకవర్గంలోని అర్హులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన 109 మందికి, ఎల్ఓసీలతో కలిపి మొత్తంగా రూ.53,72,930 చెక్కులను దర్శి టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ చేతులు మీదుగా లబ్దిదారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని దర్శి, దొనకొండ, కురిచేడు, ముండ్లమూరు, తాళ్లూరు మండల పార్టీ అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, మోడీ ఆంజనేయులు, పిడతల నెమిలయ్య, కూరపాటి శ్రీను, మేడం వెంకటేశ్వరరెడ్డి, జనసేన నాయకులు పసుపులేటి చిరంజీవి, నియోజకవర్గంలోని వివిధ హోదాల్లో ఉన్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

## చలివేంద్ర బాలికకు నవోదయ ప్రవేశ పరీక్షలో జిల్లా స్థాయి ర్యాంకు



**దర్శి, మార్చి 17, ప్రభాతవార్త**
డిసెంబర్ 13న జరిగిన నవోదయ ప్రవేశ పరీక్షలో దర్శి మండల చలివేంద్ర ప్రాథమిక పాఠశాల విద్యార్థిని పాశం అమృత జిల్లా స్థాయిలో 11 ర్యాంకు సాధించింది. వంద మార్కులకు 95మార్కులు సాధించి జిల్లా స్థాయి ర్యాంకు సాధించడం పట్ల పాఠశాల హెచ్ఎం భవనం పద్మావతి, ఉపాధ్యాయులు స్రవంతి, ప్రసూనాంబ, అమీనా బేగం, తల్లిదండ్రులు అభినందించారు. అమృత తల్లిదండ్రులు నాగలక్ష్మి, హనుమంతరావు కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తూ.. ఇరువురు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివిస్తున్నారు.

## గవర్నమెంట్ డిగ్రీ కాలేజీలో అతిథి ఉపన్యాసాలు



**దర్శి, మార్చి 17, ప్రభాతవార్త**
దర్శి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కేఆర్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాల, అద్దంకి నుంచి వచ్చిన అధ్యాపకులు హాజరై విద్యార్థులకు విజ్ఞానాన్ని పంచారు. డాక్టర్ వెటి ప్రసాద్ సూపర్ కన్డక్టివిటి అంశంపై బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ మెజర్, ఫిజిక్స్ మైనర్) 2వ సంవత్సరం విద్యార్థులకు ఉపన్యాసం అందించారు. డాక్టర్ చల్లా ప్రసాద్ లింక్డ్ లిస్ట్, దాని ఆపరేషన్స్ అంశంపై బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ 1వ సంవత్సరం విద్యార్థులకు వివరణాత్మకంగా బోధించారు. డాక్టర్ పి.శ్రీనివాసరావు, స్టేట్స్ ఆఫ్ మ్యాటర్ అంశంపై బీఎస్సీ జువాలజీ(కెమిస్ట్రీమైనర్) 2వ సంవత్సరం విద్యార్థులకు ఉపన్యాసం అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఇన్‌చార్జి డాక్టర్ కే.ప్రభుదాస్ మాట్లాడుతూ కే.రవీంద్ర, ఫిజిక్స్ విభాగాధిపతి డాక్టర్ కే.నరేష్ కుమార్ కెమిస్ట్రీ విభాగాధిపతి ఎల్.రమేష్‌బాబు ఆధ్వర్యంలో సమర్థవంతంగా నిర్వహించారు.

# పరీక్షలకు ముందు ఆంజనేయస్వామి ఆలయంలో అల ఒక ఉత్తీర్ణత కోసం ప్రత్యేక పూజలు



**యర్రగొండపాలెం, మార్చి 17, ప్రభాతవార్త**
యర్రగొండపాలెం మండల కేంద్రంలో సోమవారం నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. తొలి రోజు ప్రశాంతంగా జరిగాయి. మండల కేంద్రంలో 7 కేంద్రాల్లో నిర్వహించిన పరీక్షకు 927 మంది విద్యార్థులకు గాను 923 మంది హాజరైన విషయం తెలిసిందే. మొదటి రోజు పరీక్షకు హాజరవుతున్న సందర్భంగా విద్యార్థులు ముందుగా ఇళ్ల నుంచి బయల్దేరి స్కూళ్ళకు చేరుకుని స్కూల్ బస్సులో ఆలయాలకు వెళ్లి పూజలు నిర్వహించి పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. ఉదయాన్నే విద్యార్థులతో మాచర్ల రోడ్డులోని బ్రహ్మంగారి గుడి దగ్గర ఉన్న ఆంజనేయస్వామి విగ్రహంతో పాటు ఇతర ఆలయాలు కిక్కిరిసిపోయాయి. విద్యార్థులు తమ ఇష్టదైవాలు పాదాల చెంత హాల్ టికెట్లు, పరీక్ష రాసే పెన్నులు ఉంచి పూజలు చేశారు. అట్టలకు అగరు బత్తిలు వెలిగించి పూజారి వద్ద ఉంచారు. హాల్ టికెట్లు, పెన్నులతో పూజారి అల ఒక ఉత్తీర్ణత పూజలు నిర్వహించి విద్యార్థులలో ధైర్యం నూరిపోశారు. భక్తిశ్రద్ధలతో దేవుని ఆశీర్వాదం తీసుకున్న విద్యార్థులు ఆ తరువాత ఉపాధ్యాయుల ఆశీర్వాదం తీసుకొని పరీక్ష కేంద్రాలకు తరలిపోయారు. గ్రామాల నుంచి అట్టలతో కొందరు విద్యార్థులు ఉదయం 9గంటలకే పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. అక్కడ ప్రధాన గేట్ల వద్ద సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి విద్యార్థులను లోపలికి అనుమతించారు. అట్టలకు మిగిలి ఉన్న అగరబత్తీల పుల్లలు, కుంకుమ, పసుపు, పువ్వులను తొలగించి లోపలకు పంపించారు.

## మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన నలమలపు, పొద



**నాగులుప్పలపాడు, మార్చి 17, ప్రభాతవార్త**
మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో మంగళవారం నాడు రాష్ట్ర నాయకులు నలమలపు కృష్ణారెడ్డి, చీర్వానుప్పలపాడు గ్రామ ఎంపీటీసీ పొద పవన్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా జగన్‌మోహన్‌రెడ్డిని శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

### బాలికల గురుకుల పాఠశాలలో 5 వ తరగతి ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

**నాగులుప్పలపాడు, మార్చి 17, ప్రభాతవార్త**
నాగులుప్పలపాడు మండలంలోని అమ్మనబ్రోలు గ్రామంలో గల ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ బాలికల గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో 80 సీట్లలో ప్రవేశానికి అర్హులైన బాలికల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కే.సరుణ కుమారి ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన వారు ఈనెల 31లోగా హెచ్‌టీటీపీఎస్://ఏపీఆర్ఎస్.ఏపీసీఎఫ్ఎస్ఎస్.ఇన్ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి ఏప్రిల్ 24న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామన్నారు. వివరాలకు 8712625043 నంబరును సంప్రదించాలన్నారు.

# కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



**బల్లికురవ, మార్చి 17, ప్రభాతవార్త**
మండలంలోని ఉప్పుమాగులూరు గ్రామంలో ఎల్వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామపెద్దలు శిబిరం ఏర్పాటుకు తమ వంతు సహకారం అందజేశారు.ఈ శిబిరంలో కళ్ళలోశుక్లాలు రావడం,కంటి పొరలు తొలగించడం,తదితర సమస్యలకు పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి సిఫార్సు చేశారు.ఈ శిబిరంలో మొత్తం 15 మందికి శస్త్ర చికిత్సలు అవసరమైనట్లు గుర్తించగా, 23 మందికి ఉచితంగా కళ్ళజోళ్ళు అందజేశారు. 14 మందికి సాధారణ చికిత్సలో భాగంగా ఉచితంగా ఔషధాలు పంపిణీ చేశారు. ఈ పరీక్షలలో వీటి సతీష్, ఎఫ్ఎస్ఓ సోము, సిబ్బంది పాల్గొన్నారు.

# ముగిసిన కౌన్సిల్ పదవీ కాలం...

**- ఘనంగా వీడ్కోలు సభ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన తాజా చైర్మన్ క్రిష్ణ**



**మార్కాపురం టౌన్, మార్చి 17, ప్రభాతవార్త**
మున్సిపల్ కౌన్సిల్ సభ్యుల పదవీకాలం మంగళవారంతో ముగిసింది. ఈ సందర్భంగా తాజా మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాల మురళీకృష్ణ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిలర్లకు వీడ్కోలు సభ ఘనంగా జరిగింది. మున్సిపాలిటీలో మొత్తం 35 వార్డులకు గాను నాటి వైసిపి ప్రభుత్వంలో 30 స్థానాల్లో వైసిపి, 5 స్థానాల్లో టిడిపి విజయం సాధించిన విషయం తెలిసిందే.2024 అసెంబ్లీ ఎన్నికల తర్వాత వైసిపి నుండి 12 మంది కౌన్సిల్ సభ్యులు టీడీపీ లో చేరగా, మరికొంత మంది అధికార పార్టీకి మద్దతు పలికారు. ఈ సందర్భంగా చైర్మన్ బాల మురళీకృష్ణ మాట్లాడుతూ ఈ ఐదు సంవత్సరాల కాలంలో తమకు నిరంతరం అండగా నిలిచిన ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. చైర్మన్‌గా తనను పదవి నుండి దించేందుకు అవిశ్వాస తీర్మానం పెట్టినప్పటికీ ప్రజల ఆశీస్సులతో చెల్లుబాటు కాలేదని ఆయన అన్నారు. ప్రజల విశ్వాసమే తమకు ప్రధాన బలమని, ప్రజలు తమకు అప్పగించిన బాధ్యతలను నిజాయితీగా నిర్వర్తించేందుకు ఎల్లప్పుడూ కృషి చేశామని చెప్పారు. అలాగే తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన వైఎస్ఆర్సిపి అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, మార్కాపురం నియోజకవర్గ ఇన్‌చార్జ్ అన్నా రాంబాబులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కూడా పార్టీ ఆదేశాలను తూచ తప్పకుండా పాటిస్తూ, ప్రజాసేవలో ముందుండి పనిచేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నవోదయ ఫలితాల్లో శ్రీ విద్య సెంటర్‌కు డబుల్ సక్సెస్




**మార్కాపురం టౌన్, మార్చి 17, ప్రభాతవార్త**
స్థానిక శ్రీ విద్య కోచింగ్ సెంటర్ మరోసారి ప్రతిభ చాటుకుంది. తాజాగా విడుదలైన నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ఈ సెంటర్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు సీట్లు సాధించి డబుల్ సక్సెస్ సాధించారు. దీంతో సెంటర్‌లో ఆనంద వాతావరణం నెలకొంది. సింగపోగు విమల్ (హాల్ టికెట్ నం: 1050893), నాయుడు వెంకట సంజయ్ (హాల్ టికెట్ నం: 1052177) నవోదయ విద్యాలయంలో ప్రవేశం సాధించి తమ ప్రతిభను నిరూపించారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన ఈ విద్యార్థులు కష్టపడి చదివి ఈ విజయాన్ని అందుకోవడం విశేషం. ఈ సందర్భంగా కోచింగ్ సెంటర్ డైరెక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ, విద్యార్థుల పట్టుదల, క్రమశిక్షణతో కూడిన శ్రమ, ఉపాధ్యాయుల నిరంతర మార్గదర్శకత్వం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు. చిన్న పట్టణాల విద్యార్థులు కూడా సరైన మార్గదర్శకత్వం ఉంటే జాతీయ స్థాయి పరీక్షల్లో రాణించగలరని ఈ ఫలితాలు నిరూపించాయని అన్నారు. అధ్యాపకులు శ్రీను, ఆంజనేయులు, శంకరీ బాయ్, లక్ష్మీ ప్రసన్నలు విద్యార్థులను అభినందిస్తూ, వారి భవిష్యత్తు మరింత ప్రకాశవంతంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు కూడా సంతోషం వ్యక్తం చేస్తూ, సెంటర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ విద్య కోచింగ్ సెంటర్ గత కొన్ని సంవత్సరాలుగా నవోదయ, సైనిక్ వంటి పోటీ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధిస్తూ, ప్రాంతీయంగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటోంది. తాజా ఫలితాలతో మరోసారి తమ నాణ్యతను నిరూపించుకుంది.

## ఉమెన్స్ లీడర్షిప్ ఎక్సెన్స్ అవార్డు అందుకున్న షేక్ షబానా




**మార్కాపురం టౌన్, మార్చి 17, ప్రభాతవార్త**
మార్కాపురం ఇటీవల హైదరాబాదులోని షి సెలబ్రేట్ హేర్ 2026 పేరుతో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జరిగిన కార్యక్రమంలో లియోన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బిజెపి మాజీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ మరియు నేషనల్ ఉమెన్ సెల్ వైస్ చైర్మన్ షేక్ షబానాకు ఘన సత్కారం దక్కింది. ఈ కార్యక్రమంలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన మహిళలకు ప్రత్యేకించి అవార్డులను ప్రధానం చేశారు లియోన్స్ క్లబ్ సభ్యులు. మార్కాపురం మరియు పరిసర ప్రాంతాలలో షేక్ షబానా చేసిన సేవలను, నాయకత్వాన్ని, కృషి మరియు ప్రతిభను గుర్తించిన లియోన్స్ క్లబ్ సభ్యులు డాక్టర్ సాభా ఫాతిమా ప్రత్యేక ఆహ్వానం పంపి హైదరాబాదులో జరిగిన కార్యక్రమంలో ఉమెన్ లీడర్షిప్ ఎక్సలెన్స్ అవార్డును అందించారు.ఈ సందర్భంగా షేక్ షబానా మాట్లాడుతూ మానవసేవే మాధవసేవని భావించి సాటి మనుషులకు ఉపకారం చేయడం నాకు ఎంతో సంతృప్తిని కలిగిస్తుందన్నారు.నా సేవలను గుర్తించిన లియోన్స్ క్లబ్ వారు నాకు ఈ అవార్డును అందించడం నాకు ఎంతో ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ గౌరవాన్ని దక్కించిన లియోన్స్ క్లబ్ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు చెప్పారు. ఇలాంటి ప్రోత్సాహం నాకు ఇంకా మంచి సేవ చేయడానికి ప్రేరణ ఇస్తుందని అన్నారు. అవార్డును అందించిన లియోన్స్ క్లబ్ వ్యవస్థాపకులు కె రాకేష్, డాక్టర్ సాబా ఫాతిమా మరియు ఇతర సభ్యులకు నిర్వాహకులకు షేక్ షబానా కృతజ్ఞతలు తెలిపారు.

7_7.qxd 3/18/2026 12:24 AM Page 1



## రామసముద్రం గ్రామంలో రైతున్నా మీ కోసం కార్యక్రమం



త్రిపురాంతకం, మార్చి 17,ప్రభాతావార్త

రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా మండలంలోని రామసముద్రంగ్రామంలో మంగళ వారం అధికారులు,ప్రజాప్రతినిధులు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు రైతులతో మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ 3వ విడత పంపిణీ గురుంచి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి మండల వ్యవసాయ అధికారి బి సంగమేశ్వర రెడ్డి మాట్లాడుతూ ప్రతి రైతు వ్యవసాయనికి టెక్నాలజీ జోడించి వ్యవసాయ పరిజ్ఞానం, అదునాతన పద్ధతులు మెరుగుపర్చుకోవాలి అని, దాని కోసం ప్రతి రైతు ఏపిఏఐఎంఎస్ 2.0 అనే యాప్‌ను ప్లే స్టోర్ నుంచి డౌన్లోడ్ చేసుకొని ఉపయోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ,పశు సంవర్ధకశాఖ, మార్కెటింగ్ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఇంకా 5రోజులపాటు జరుగుతుందని ప్రతి ఒక్క రైతు రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, మండల అధ్యక్షులు మేకలవలరాజు, సొసైటీ అధ్యక్షులు అల్లూరిరెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### లక్ష్మి సీతారామాంజనేయ శర్మకు శ్రీశైలం దేవస్థానంలో ఉగాది పురస్కారం



త్రిపురాంతకం, మార్చి 17,ప్రభాతావార్త

త్రిపురాంతకం మండలంలోని కొత్త అన్నసముద్రం గ్రామానికి చెందిన సంస్కృతవేద పండితులు శ్రేష్టి లక్ష్మీ సీతారామాంజనేయ శర్మ సంస్కృత భాషకు, భక్తికి, ఆధ్యాత్మిక సాహిత్యాలకు సంస్కృత వేద పండితులైన లక్ష్మి సీతారామాంజనేయ శర్మను శ్రీశైలం దేవస్థానం పాలకమండలి వారు ఉగాది సాంప్రదాయ సత్కారాన్ని సత్కరించాలని శ్రీశైలం దేవస్థానం వారు నిర్ణయించి వారిని ఆహ్వానించడమైనది. ఈ పురస్కారాన్ని సత్కార్యాన్ని శ్రేష్టి సీతారామాంజనేయ శర్మకు శ్రీశైలం అక్క మహాదేవి ఆలయ ప్రాంగణంలో ఈ పురస్కార సత్కారాన్ని అందుకునేందుకు హాజరుకావాలని శ్రీశైలం దేవస్థానం తెలియజేసింది.

# మార్కాపురంలో విద్యుత్ అదాలత్

### - 26 ఫిర్యాదులు స్వీకరణ, 8 ఫిర్యాదులు తక్షణ పరిష్కారం



మార్కాపురం, మార్చి 17, ప్రభాతవార్త

మార్కాపురం సబ్ డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి నిర్వహించిన విద్యుత్ అదాలత్, అవగాహన సదస్సు మంగళవారం విజయవంతంగా జరిగింది. పట్టణం లోని కేఆర్ గ్రాండ్స్ (చెక్కవారి కళ్యాణ మండపం), తర్లుపాడు రోడ్డులో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ అదాలత్‌లో వినియోగదారుల నుంచి మొత్తం 26ఫిర్యాదులు అందగా, వాటిలో 8ఫిర్యాదులను అక్కడికక్కడే పరిష్కరించారు. మిగిలిన 18 ఫిర్యాదుల్లో 2పరిధిలో లేనివిగా గుర్తించగా, 16 ఫిర్యాదులపై ఫీల్డ్ రిపోర్టు ఆధారంగా సిజిఆర్ఎఫ్ చైర్‌పర్సన్ తదుపరి చర్యలు తీసుకోనున్నారు. కార్యక్రమానికి సిజిఆర్ఎఫ్ చైర్‌పర్సన్ ఎన్ విక్టర్ ఇమ్మానుయేల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వినియోగదారులు తమ సమస్యలను వ్రాతపూర్వకంగా అధికారులకు తెలియజేశారు. ఈ సమావేశంలో సాంకేతిక,ఆర్థిక మరియు స్వతంత్ర సభ్యులు, సీనియర్ అకౌంట్స్ అధికారులు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పివి నాగేశ్వరరావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ సియా నాయక్ తదితర అధికారులు, వివిధ మండలాల సిబ్బంది, వినియోగదారులు, తదితరులు పాల్గొన్నారు.

# కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవు

### - గ్యాస్ ఏజెన్సీ డిస్ట్రిబ్యూటర్లకు జేసీ హెచ్చరిక





మార్కాపురం, మార్చి 17,ప్రభాతవార్త

జిల్లాలో గ్యాస్ సిలిండర్ల కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు గ్యాస్ ఏజెన్సీ డిస్ట్రిబ్యూటర్లను హెచ్చరించారు. మంగళవారం మార్కాపురం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం గ్యాస్ పంపిణీ విధానం,లోటుపాట్లు,కొరత రాకుండా తీసుకోవాల్సిన చర్యలు, ప్రభుత్వ ఆదేశాలపై డిస్ట్రిబ్యూటర్లకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు. గ్యాస్ సిలిండర్లను బ్లాక్ మార్కెట్‌కు తరలించడం, అధిక ధరలకు విక్రయించడం, అక్రమంగా నిల్వ చేయడం వంటి చర్యలకు పాల్పడకూడదని కట్టుదిట్టంగా ఆదేశించారు. వినియోగదారులు బుక్ చేసుకున్న సిలిండర్లను గ్రామాల్లో పంపిణీ చేసే సమయంలో అదనపు డబ్బులు డిమాండ్ చేయరాదని తెలిపారు. అలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని, ప్రజల్లో నమ్మకం పెంపొందించాల్సిన బాధ్యత డిస్ట్రిబ్యూటర్లదేనని స్పష్టం చేశారు. నూటికి 95శాతం మంది వినియోగదారులు సంతృప్తి చెందేలా సేవలు అందించాలని సూచించారు. గ్రామాల్లో 45 రోజుల గ్యాప్‌తో, పట్టణాల్లో 25 రోజుల గ్యాప్‌తో గ్యాస్ బుకింగ్ చేసుకోవాలని వినియోగదారులకు సూచించారు. ఒక్క సిలిండర్ ఉన్న వారు అయిదు రోజుల ముందుగానే బుక్ చేసుకోవాలని, స్పాట్ బుకింగ్ డిమాండ్ చేయకూడదని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి డి.అంకయ్య,సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 31 లోపు పన్నులు చెల్లించాలి .. వడ్డీపై 50% రాయితీ..

### - మార్కాపురం మున్సిపల్ కమిషనర్ డీ వి ఎస్ నారాయణరావు



మార్కాపురం, మార్చి 17, ప్రభాతవార్త

మార్కాపురం పురపాలక సంఘం పరిధిలోని ఇంటి పన్ను, ఖాళీ స్థలం పన్ను బకాయిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అవకాశం కల్పించింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన జిఓ నం.58 (తేది: 2026 మార్చి 16) ప్రకారం, పాత బకాయిలపై వడ్డీలో 50శాతం రాయితీని ప్రకటించింది. ఈ విషయాన్ని మున్సిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణరావు వెల్లడించారు. మార్చి 31లోపు పాత బకాయిలతో పాటు ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పన్నును ఒకేసారి చెల్లించిన వారికి మాత్రమే ఈ రాయితీ వర్తిస్తుందని తెలిపారు. గడువు అనంతరం పూర్తి వడ్డీతోనే పన్నులు చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సదుపాయం ద్వారా పన్ను బకాయిదారులు తమ వడ్డీ భారాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చని, ఈ అవకాశాన్ని తప్పకుండా వినియోగించుకోవాలని ఆయన సూచించారు. అలాగే కుళాయి పన్నులు, ట్రేడ్ లైసెన్స్ ఫీజులను కూడా సమయానికి చెల్లించాలని కోరారు. పట్టణ అభివృద్ధికి ప్రతి పౌరుడు సహకరించాలని, మనం చెల్లించే పన్నులు రోడ్లు,డ్రైనేజీ,తాగునీరు, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ఉపయోగపడతాయని కమిషనర్ తెలిపారు. మార్చి 31లోపు పన్నులు చెల్లించి వడ్డీపై రాయితీ పొందాలని మున్సిపల్ అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలి : ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, మార్చి 17, ప్రభాతవార్త

స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా సిద్ధంగా ఉండాలని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పిలుపునిచ్చారు. మార్కాపురం జిల్లా గిద్దలూరులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి గ్రామ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు ఇంటింటికి వెళ్లి వివరించాలని, లబ్ధిదారులకు స్పష్టమైన అవగాహన కల్పించాలని నాయకులకు తెలిపారు. రైతన్న - మీకోసం కార్యక్రమంలో భాగంగా ప్రతి రైతు సమస్యలను తెలుసుకుని, పీఎం కిసాన్ నిధుల మంజూరు స్థితిని పరిశీలించాలని సూచించారు. సాంకేతిక సమస్యలు ఉన్న రైతులకు తగిన మార్గదర్శనం చేసి, అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం చూపాలని పేర్కొన్నారు. పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం మనందరి బాధ్యత అని ఎమ్మెల్యే అన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ నాయకులు, మార్కెట్ యార్డ్ చైర్మన్‌లు, వైస్ చైర్మన్‌లు, సొసైటీ బ్యాంక్ ప్రతినిధులు, మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచ్‌లు, పట్టణ అధ్యక్షుడు, కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్లకు సత్కరించిన వైసిపి ఇన్చార్జి కేపీ నాగార్జున్ రెడ్డి



గిద్దలూరు, మార్చి 17, ప్రభాతవార్త

గిద్దలూరు నగర పంచాయతీకి చెందిన కౌన్సిలర్ల పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో పలువురు కౌన్సిలర్లను మాజీ ఎమ్మెల్యే, గిద్దలూరు నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి కేపీ నాగార్జున్ రెడ్డి శాలువాలు కప్పి, పూలమాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవలందించిన కౌన్సిలర్ల కృషిని ప్రశంసిస్తూ, భవిష్యత్తులో కూడా ప్రజా సేవలో చురుకుగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో వారు చూపిన నిబద్ధతను కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఎంపాడు పోలీసుస్టేషన్‌ను తనిఖీ చేసిన కనిగిరి సీఐ శ్రీనివాసులు



హనుమంతునిపాడు, మార్చి 17, ప్రభాతవార్త

హనుమంతునిపాడు పోలీసు స్టేషన్‌ను మంగళవారం కనిగిరి సీఐ ఉప్పు శ్రీనివాసరావు సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో నిర్వహిస్తున్న కేసుల సీడీ ఫైళ్ళను, స్టేషన్ రికార్డులను సమగ్రంగా పరిశీలించారు. పెండింగ్ కేసులను వేగవంతంగా పూర్తి చేయాలని, రికార్డుల నిర్వహణలో మరింత పారదర్శకత పాటించాలని సిబ్బందికి సూచనలు చేశారు. ప్రజలకు సత్వర న్యాయం అందించే విధంగా పని చేయాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతాయుతంగా వ్యవహారించాలని ఆదేశించారు.అదే విధంగా శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నివారణలో మరింత చురుకుగా వ్యవహారించాలని, గ్రామ స్థాయిలో పోలీసు - ప్రజల మధ్య సత్సంబంధాలు పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో హెచ్ఎంపాడు పోలీసు స్టేషన్ ఎస్సై కే.మాధవరావు, సిబ్బంది పాల్గొన్నారు.

### వాహన తనిఖీలు నిర్వహించిన సీఐ



హనుమంతునిపాడు, మార్చి 17, ప్రభాతవార్త

విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా వేములపాడు రోడ్డులో మంగళవారం కనిగిరి సీఐ ఉప్పు శ్రీనివాసరావు, ఎస్సై మాధవరావుతో కలిసి వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులకు హెల్మెట్ ధరించడంపై అవగాహన కల్పించడంతో పాటు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఈ చలాన్లు విధించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్ లక్ష్యాలు సాధించాలి

### - ఎంఈఓ రాజాల కొండారెడ్డి



సీఎస్‌పురం, మార్చి 17, ప్రభాతవార్త

ప్రాథమిక స్థాయి విద్యార్థులలో గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్ లక్ష్యాలు సాధించేందుకు కృషి చేయాలని మండల విద్యాశాఖాధికారి రాజాల కొండారెడ్డి అన్నారు. మండల కేంద్రమైన సీఎస్‌పురంలోని ప్రాథమిక పాఠశాలలను మంగళవారం తనిఖీ చేసి ఎఫ్ఎల్ఎన్ అమలు తీరును పరిశీలించారు. గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్ అమలులో భాగంగా బుధవారం అన్నిప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహించాలన్నారు. శనివారం క్లస్టర్ స్థాయిలో, 24వ తేదీన మండల స్థాయిలో ఎఫ్ఎల్ఎన్ ప్రతిభా సామర్థ్య పరీక్షలు నిర్వహించనున్నామన్నారు. మండల,జిల్లా స్థాయి విజేతలకు సర్టిఫికేట్లు మెమొంటోలు అందించడం జరుగుతుందని ఎంఈఓ కొండారెడ్డి తెలిపారు. ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌లో భాగంగా అన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో, ప్రాథమిక పాఠశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి నూరుశాతం నమోదు, నిలకడ సాధించాలని ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు సూచించారు.

## శీలంవారిపల్లిలో 21న రాష్ట్రస్థాయి ఆర్సిసి క్రికెట్ టోర్నమెంట్



సీఎస్‌పురం, మార్చి 17, ప్రభాతవార్త

చంద్రశేఖరపురం మండలం శీలంవారిపల్లి గ్రామంలో శ్రీరామనవమి పండుగను పురస్కరించు కుని రాష్ట్రస్థాయి 23వ ఆర్సీసీ క్రికెట్ టోర్నమెంట్‌ను ఈ నెల 21న కనిగిరి మాజీ శాసనసభ్యులు కదిరి బాబురావు ప్రారంభించనున్నట్లు ఆర్సీసీ క్రికెట్ కమిటీ సభ్యులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ గ్రామస్తుల సహకారంతో ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ క్రికెట్ పోటీలు యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు దోహదపడుతుందన్నారు. మొదటి బహుమతిగా కదిరి ప్రకాశరావు అండ్ బ్రదర్స్ తరుపున రూ.75,116 నగదు, షీల్డ్ ద్వితీయ బహుమతిగా మాజీ ఎంపీటీసీ మునగల వెంకట నారాయణరెడ్డి, మునగల ప్రవీణ్ కుమార్ రెడ్డి తరుపున రూ.45,116 నగదు, షీల్డ్ తృతీయ బహుమతిగా కదిరి రత్నం కుమారుడు శివ తరుపున రూ.25,116 నగదు,షీల్డ్, చతుర్ధ బహుమతిగా రావూరి నారయ్య జ్ఞాపకార్థం కుమారులు వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు తరుపున రూ.15,116 నగదు షీల్డ్ అందజేయనున్నట్లు తెలిపారు. టోర్నమెంట్‌కు మ్యాన్ ఆఫ్ ది సిరీస్ షేక్ ఖాజావలి(బొంబాయి జ్యువెలర్స్) రూ.4,116 నగదు, షీల్డ్ ప్రకటించగా, ప్రతి మ్యాచ్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ బహుమతిని కదిరి వెంకటనరసయ్య లక్ష్మమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇరగని చలపతి అందజేయనున్నారు. అలాగే బెస్ట్ బ్యాట్స్‌మెన్,బెస్ట్ బౌలర్ బహుతులను మూరం నారాయణరెడ్డి ప్రకటించారు. టోర్నమెంట్ నిర్వహణలో భాగంగా గ్రౌండ్ శుభ్రపరిచే బాధ్యతను సర్పంచ్ బుజ్జి, టెంట్ మైకు సెట్టింగ్ దాత కొట్టే శ్రీనివాసులు(మేస్త్రీ), క్రీడాకారులకు భోజన వసతి కల్పించిన దాతలు పిడుగు రామాంజయ్య జ్ఞాపకార్థం మనుమడు పోతంశెట్టి రాకేష్,లింగంకొండయ్య జ్ఞాపకార్థం కుమారులు దినేష్,మహేష్ అందిస్తున్నారు. మినరల్ వాటర్‌ను శంకర్‌శెట్టి ఆదినారాయణ అండ్ బ్రదర్స్, ఉచిత మజ్జిగ పంపిణీ రావూరి రత్నం జ్ఞాపకార్థం కుమారులు కిరణ్, రాజేష్ చేపడుతున్నారు. కరపత్రాలను ప్రచురించిన దాత షేక్ నాయబ్ రసూల్ అందజేశారు. క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణకు సహకరించిన దాతలకు, యూత్ ఫోర్సు కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. టోర్నమెంట్‌లో పాల్గొనదలచిన జట్టు వెయ్యి రూపాయలు ఎంట్రీ ఫీజు చివరి తేదీ 20లోపు నమోదు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు ముడియాల గోపి (943355202), షేక్ సత్తార్(7013898748) ఫోన్ నంబర్లను సంప్రదించాలని కోరారు.

## పంచాయతీలకు ఏప్రిల్ 2 నుంచి ప్రత్యేక అధికారులు

నాగులుప్పలపాడు, మార్చి 17, ప్రభాతవార్త

జిల్లాలో పంచాయతీ సర్పంచ్‌ల పదవీ కాలం ముగియడంతో ఏప్రిల్ 2నుంచి జిల్లాలో ప్రత్యేక అధికారుల పాలన సాగుతోందని డీపీవో వెంకటేశ్వరావు అన్నారు. పంచాయతీ ఎన్నికలు జరిగే వరకు ప్రత్యేక అధికారులను నియమిస్తున్నట్లు తెలిపారు. పంచాయతీల అభివృద్ధికి అధికారుల ద్వారా పాలన సాగుతుందని చెప్పారు. ప్రకాశం జిల్లాలోని 27 మండలాల్లో 519 పంచాయతీలు, మార్కాపురం జిల్లాలో 21 మండలాలకు 405 మంది అధికారులు ఉంటారన్నారు.

# శాంతిభద్రతలపై అప్రమత్తం - డీఎస్పీ



కందుకూరు మార్చి 17, ప్రభాతవార్త

శాంతిభద్రతలపట్ల అప్రమత్తంగా ఉండాలని కందుకూరు డీఎస్పీ సిహెచ్ బాలసుబ్రహ్మణం పోలీస్ సిబ్బందికి సూచించారు. మంగళవారం డీఎస్పీ కార్యాలయంలో పోలీస్ అధికారులు, సిబ్బందితో నెలవారీ సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అన్నిరకాల కేసుల పురోగతిని రికార్డులతో క్షేత్రస్థాయి పరిస్థితిని సమీక్షించారు. మహిళల,పిల్లలకేసులతోపాటు ఆస్థి,సైబర్ దొంగతనం,మోసం తదితర కేసుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన సిబ్బందికి సూచించారు. పెండింగ్ లో ఉన్న అన్ని కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఆయన ఆదేశించారుప. ఈ కార్యక్రమంలో కందుకూరు సీఐ అన్వర్‌బాషా, గడ్లూరు సీఐ నరేష్‌కుమార్‌తోపాటు కందుకూరు టౌన్, కందుకూరు రూరల్, ఉలవపాడు, వీవిపాలెపం, పొన్నలూరు, మర్రిపూడి సబ్ ఇన్స్పెక్టర్స్ హాజరైనారు.

# నవోదయకు ప్రగతి స్కూలు పిల్లలు



కందుకూరు మార్చి 17, ప్రభాతవార్త

వలేటివారిపాలెంలోని ప్రగతి పాఠశాల 5వ తరగతి విద్యార్థులు నీలం వర్షిత్‌రాజ్,మద్దులూరి యశ్వంత్‌లు నవోదయ పాఠశాల విద్యాభ్యాసానికి ఎంపికయ్యారు.మంగళవారం విడులైన 6వ తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాలలో ఈ మేరకు ప్రకటించారు. వీరిని స్కూల్ కరస్పాండెంట్ దాసరి తిరుమలరావు,ప్రిన్సిపల్ వాకమల్ల అజయ్ కుమార్‌లుతోపాటు తల్లిదండ్రులు అభినందించారు.వీరికి నవోదయ పాఠశాలలో ఇంటర్‌వరకు ఉచిత విద్యబోధన వసతి కల్పించనున్నారు.

# రెవిన్యూ సిబ్బందిని నియమించండి - ఎమ్మెల్యే



కందుకూరు మార్చి 17, ప్రభాతవార్త

కందుకూరు నియోజకవర్గంలో రెవిన్యూ సిబ్బందిలేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒంగోలులో జిల్లాకలెక్టర్ రాజాబాబు, సబ్‌కలెక్టర్ కల్పనా కుమారిని కలిసి వివరించారు.సిబ్బంది కొరతతో రెవిన్యూ సమస్యల పరిష్కారంలో జాప్యం జరుగుతోందన్నారు.ముఖ్యంగా పలు భూసమస్యల అనేక ఫైల్స్ పెండింగ్‌లో ఉన్నాయన్నారు .త్వరితగతిన రెవిన్యూశాఖలో ఖాళీలు భర్తీచేయాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు కోరారు. నియోజవర్గంలో పలు అభివృద్ధి పనుల గురించి చర్చించారు.ఈ కార్యక్రమంలో కందుకూరు సబ్ కలెక్టర్ దామెర హిమవంశీపాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, మార్చి 17, ప్రభాతవార్త

రైతుల సంక్షేమమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. మండలంలోని క్రిష్ణంశెట్టి పల్లె గ్రామంలో మంగళవారం నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతుల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పంటల సాగులో అధికారుల సూచనలు, సలహాలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. రైతులు ఆయన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, పాలుగుళ్ల ప్రతాప్ రెడ్డి, భూపాల్ రెడ్డి, సర్పంచ్ దాసరి ఎలిజబెత్, పగడాల శ్రీను, దప్పిలి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ రంగారావు, మాజీ జెడ్పీటీసీ మచ్చ వెంకటేశ్వర్లు, రవిప్రకాష్ రెడ్డి, ప్రసాద్, మాజీ ఎంపీటీసీ శ్రీను, కేశవులు, షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

# అనుమలవీడు, కాల్వపల్లిలో రైతన్న మీకోసం



రాచర్ల, మార్చి 17, ప్రభాతవార్త

మండలంలోని అనుములవీడు, కాల్వపల్లి గ్రామాలలో మంగళవారం మండల వ్యవసాయ అధికారి షేక్ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ అధికారి మహబూబ్ బాష మాట్లాడుతూ ఆరు తడి పంటలపై రైతులు మొగ్గు చూపాలని అన్నారు. ప్రకృతి వ్యవసాయంలో భాగంగా ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ అను పద్ధతి రైతులు అవలంబించాలని సూచించారు. ఈ పద్ధతిలో 30 రకాల విత్తనాలు ఒకే పొలంలో వేయడం వల్ల రైతుకు అదనపు ఆదాయం రావడమే కాకుండా తేమశాతాన్ని భూమి పట్టి ఉంచుతుందని తొందరగా మెట్టకు వచ్చే అవకాశం ఉండదని అన్నారు. అన్ని రకాల విత్తనాలను వేసుకొని భూమిలో కలియ దున్నడం వలన మంచి ఎరువు భూమికి అందించవచ్చున్నారు. వచ్చే ఖరీఫ్ సీజన్లో వేసుకుని పోయే పంటల గురించి రైతులతో చర్చించి తగు సూచనలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో అనుములవీడు సర్పంచ్ లతీఫ్ ఏ ఏ శ్రావణి రైతులు పాల్గొన్నారు.

### కొండికందుకూరులో యువకుడు మృతి



మృతుడు (ఫైల్ పోటో)

కందుకూరు మార్చి 17, ప్రభాతవార్త

మండలంలోని కొండికందుకూరులో బక్కముంతల ప్రసాద్ (19)ప్రమాదవశాత్తు చెరువులోని నీటికుంటలో పడి మంగళవారం మృతిచెందాడు.గేదెలు మేపుకుంటున్న సమయంలో చెరువుకుంటలోని గేదెలు కోసం మృతుడు చెరువులోకి దిగాడు.ఈ నేపద్యంలో మట్టి తీసిన గుంటలు లోతుగా ఉండటంతో ఈయన మృతిచెందినట్లు బంధువులు తెలిపారు.యువకుడు మృతితో గ్రామములో విషాదఛాయలు నెలకొన్నాయి. చేతికందిన కొడుకు అకాల మరణం చెందడంతో తల్లిదండ్రులు, బంధువుల రోదనలు మిన్నంటాయి.

### పదవ తరగతి పరీక్షలకు సంబంధించి ఎస్సీ హాస్టల్లో విద్యార్థులతో విద్యాభివృద్ధిపై సమీక్షించిన ఎంపీడీవో సురేష్‌బాబు



సంతనూతలపాడు, మార్చి 17, ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ రాజాబాబు ఆదేశాల మేరకు సంతనూతలపాడులోని ఎస్సీ హాస్టల్ నందు పదవ తరగతి పరీక్షలకు సంబంధించి విద్యార్థులతో మంగళవారం నాడు ఎంపీడీవో డి.సురేష్‌బాబు విద్యాభివృద్ధిపై సమీక్షించారు. ఈనెల 18న హిందీ పరీక్ష జరగనున్న సందర్భంగా ఆయా పరీక్షకు సంబంధించి ముందస్తుగా విద్యార్థులతో ఎంపీడీవో సురేష్‌బాబు ప్రత్యేకంగా చర్చించారు. విద్యార్థులు స్టడీ అవర్‌ను ఆయన పరిశీలించారు. పరీక్షల వేళ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయన విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చారు. హాస్టల్ ప్రాంగణంలో బాత్రూమ్స్‌ను ఎంపీడీవో సురేష్‌బాబు పరిశీలించి వసతులపై విద్యార్థులతో ఆయన చర్చించారు. తాగునీటికి సంబంధించి ఇటీవల ఎంపీడీవో సురేష్‌బాబు పర్యవేక్షణలో ఆయా సమస్యలను పరిష్కరించాలు. పదో తరగతిని పురస్కరించుకుని విద్యార్థులతో భాగా చదివించాలని హాస్టల్ వార్డెన్ రవికి ఎంపీడీవో సురేష్‌బాబు సూచనలు ఇచ్చారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్దదృష్టి పెట్టాలన్నారు.విద్యార్థులకు విద్య, ఆరోగ్యం ఎడల తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## రైతన్న మీ కోసం కార్యక్రమంను విజయవంతంగా నిర్వహించాలి

### - ఎమ్మెల్యే బీఎన్ విజయ్ కుమార్



సంతనూతలపాడు, మార్చి 17, ప్రభాతవార్త

రైతన్న మీ కోసం కార్యక్రమంను సంతనూతలపాడు నియోజకవర్గంలో విజయవంతం గా నిర్వహించాలని సంతనూతలపాడు శాసన సభ్యులు బీఎన్ విజయ్ కుమార్ పేర్కొన్నారు. ఒంగోలులోని సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే విజ్ కుమార్ కార్యాలయంలో మంగళవారం జరిగిన మండల పార్టీ టీడీపీ నేతలతో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతన్న మీ కోసం కార్యక్రమాలను ఆరు రోజుల పాటు నిర్వహించాలని ఎమ్మెల్యే విజయ్ కుమార్ తెలిపారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఇంటింటికి వెళ్లి దీనిపై కరపత్రాలు పంపిణీ చేయాలన్నారు. ఈనెల 18న చీమకుర్తి పట్టణం, 23న మద్దిపాడు మండలం నందిపాడు గ్రామం, 24న సంతనూతలపాడు మండలం రుద్రవరం గ్రామం, 25న నాగులుప్పలపాడు మండలం హనుమాపురం గ్రామాల్లో ఎమ్మెల్యే విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలకు కూటమి నాయకులు, టీడీపీ నేతలు కార్యకర్తలు పాల్గొనాల్సిందిగా కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర పొగాకు ఉత్పత్తిదారుల సహకార సమైఖ్య అధ్యక్షులు మండల జయంతిబాబు, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి అడకా స్వాములు, సంతనూతలపాడు చీమకుర్తి, మద్దిపాడు, నాగులుప్పలపాడు,మండలాల టీడీపీ అధ్యక్షులు మద్దినేని నాగులుప్పలపాడు మండలాల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, గొట్టిపాటి రాఘవరావు, ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, తెళ్ళ మనోజ్ కుమార్, సంతనూతలపాడు మండల టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బూరి శ్రీనివాసరావు, మద్దిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మన్నం రాజేశ్వరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే విజయ్ కుమార్ కార్యాలయంలో జరిగిన ప్రజా దర్బార్‌కు 30 అర్జీలు



సంతనూతలపాడు, మార్చి 17, ప్రభాతవార్త

ఒంగోలులోని సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్ కుమార్ కార్యాలయంలో మంగళవారం నాడు జరిగిన ప్రజా దర్బార్‌కు నియోజకవర్గ పరిధిలోని ప్రజల నుండి వివిధ సమస్యలకు సంబంధించి 30 అర్జీలు వచ్చాయి. బాధితులు తమ సమస్యలపై ఎమ్మెల్యే విజయ్ కుమార్‌కు విన్నవించి తదుపరి వినతిపత్రాలను అందజేశారు. గృహ నిర్మాణ అనుమతులు, రేషన్ కార్డులు,నూతన పెన్షన్లు, తదితర వాటికి అధికంగా అర్జీలు వచ్చాయి. సంబంధిత అధికారులతో చర్చించి బాధితుల సమస్యలను పరిష్కరించనున్నట్లు ఎమ్మెల్యే విజయ్ కుమార్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం పరిధిలోని ప్రజా ప్రతినిధులు, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

### రాష్ట్ర మంత్రులు నారా లోకేష్‌ను కలిసిన ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు





కనిగిరి, మార్చి 17, ప్రభాతవార్త

కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌యారవ రమా శ్రీనివాస్ మంగళవారం ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో, యువ నాయకులు నారా లోకేష్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని మార్కెట్ కమిటీల అభివృద్ధి, రైతులకు మెరుగైన సౌకర్యాల కల్పన వంటి అంశాలపై చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల, ఉయ్యూరు, మంగళగిరి తదిరత ప్రాంతాల మార్కెట్ కమిటీ చైర్మన్లు పాల్గొన్నారు. అనంతరం విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్‌ను కూడా యారవ రమా శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానిక వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి, రైతు సమస్యల పరిష్కారం తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఉయ్యూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మంగళగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు సంతనూతలపాడు మండల స్థాయిలో ప్రజా వేదిక

సంతనూతలపాడు, మార్చి 17, ప్రభాతవార్త

సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయం వద్ద ఈ నెల 18న బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు మండల స్థాయిలో ఎంజీ ఎన్ఆర్ఈజీఎస్ ప్రజావేదిక జరగనున్నట్లు ఎంపీడీవో డి.సురేష్‌బాబు తెలిపారు. సంతనూతలపాడు మండలంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి జరిగిన ఎన్ఆర్ఈజీఎస్ పనులపై ఈ ప్రజా వేదిక కార్యక్రమం జరగనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఫిబ్రవరి 9 నుండి మార్చి 10వరకు మండలంలో జరిగిన ఎన్ఆర్ఈజీఎస్ పనులపై సామాజిక తనిఖీ బృందం పరిశీలించినట్లు తెలిపారు. 17 సామాజిక తనిఖీ కార్యక్రమం ఈ సందర్భంగా జరగనున్నట్లు ఆయన వెల్లడించారు. జిల్లా, మండల స్థాయి అధికారులు ఈ ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. మండలంలోని ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు,గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారులు, ఉపాధి హామీ మేట్స్, సిబ్బంది పాల్గొనాల్సిందిగా ఎంపీడీవో సురేష్‌బాబు కోరారు.

# రైతన్న మీ కోసం కార్యక్రమం

## - రైతులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన



**కనిగిరి, మార్చి 17, ప్రభాతవార్త**
పీసీపల్లి మండలంలోని పీసీపల్లి పంచాయతీలో మంగళవారం రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు .శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నసింహారెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో రైతులను కలిసి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న పథకాల వివరాలను వ్యవసాయశాఖ అధికారులు రైతులకు తెలిపాఠు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందే విధంగా పంటలు సాగు చేయాలని, అవసరమైన సూచనలు - సలహాలు స్థానిక వ్యవసాయ అధికారులను సంప్రదించి తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వేమూరి రామయ్య, మండల క్లస్టర్ ఇన్‌చార్జి పులి ప్రతాప రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు కంచర్ల వెంగయ్య, ప్రధాన కార్యదర్శి మూలే సత్తిరెడ్డి, సురేష్, ఎబినేజర్, గురవయ్య, ప్రసాద్, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం పరిశీలన



**కనిగిరి, మార్చి 17, ప్రభాతవార్త**
పీసీపల్లి మండలంలోని జడ్పీ పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు.శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు వేమూరి రామయ్య ఆధ్వర్యంలోఈ పరిశీలన న్విహించారు.పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యత, వంటశాల పరిశుభ్రత, విద్యార్థులకుఅందుతున్న సౌకర్యాలను పరిశీలించి సంబంధిత సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు విద్యార్థులకు సక్రమంగా చేరేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరక్టర్ ఉండేల పిచ్చిరెడ్డి, మండల క్లస్టర్ ఇన్‌చార్జి పులి ప్రతాప్‌రెడ్డి, గ్రామ పార్టీఅధ్యక్షుడు కంచర్ల వెంగయ్య, పరిమి శర్మ, మూలే వెంకటేశ్వరరెడ్డి, గుంటగాని జోసెఫ్, సత్తెనపల్లి ప్రభు తదితరులు పాల్గొన్నారు.

# కందుల కొనుగోలు కేంద్రం పరిశీలన

## - రైతులకు మెరుగైన సేవలు అందించాలని సూచన



**కనిగిరి, మార్చి 17, ప్రభాతవార్త**
పీసీపల్లి మండల కేంద్రంలోని సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కందుల కొనుగోలు కేంద్రాన్ని నాయకలు పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు.ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్య కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా సొసైటీ డైరక్టర్ ఉండేలా పిచ్చిరెడ్డి మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలు సక్రమంగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు వేమూరి రామయ్య మాట్లాడుతూ రైతులు తమ పంటలను నిరభ్యంతరంగా విక్రయించుకునే విధంగా కొనుగోలు కేంద్రంలో అన్ని ఏర్పాట్లు ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల క్లస్టర్ ఇన్‌చార్జి పులి ప్రతాప్‌రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు కంచర్ల వెంగయ్య, పరిమి శర్మ, మూలే వెంకటేష్‌రెడ్డి, గుంటగాని జోసెఫ్, ప్రభు, రైతులు కల్లూరి మాలకొండయ్య, వీరపనేని హరిబాబు, కుక్కపల్లి నరేష్, వేమూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే ఉగ్ర

### - అపరిశుభ్రతపై సిబ్బందికి హెచ్చరిక





**కనిగిరి, మార్చి 17, ప్రభాతవార్త**
కనిగిరి మోడల్ స్కూల్‌ను శాసనసభ్యులు, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మంగళవారం సందర్శించారు. పాఠశాలలో అమలవుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, తాగునీటి వసతి, విద్యార్థులకు అందుతున్న ఇతర సౌకర్యాలపై పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన ఎమ్మెల్యే, భోజన నాణ్యత, తాగునీటి సౌకర్యం, తరగతి గదుల పరిస్థితి తదితర విషయాలపై అడిగి తెలుసుకున్నారు. తరగతి గదుల్లో అపరిశుభ్రత కనిపించడంతో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ పాఠశాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు త్వరలోనే ఆర్వో ప్లాంట్ ఏర్పాటు కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే ఉగ్ర తెలిపారు. పాఠశాలలో ఉన్న సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ ఉన్నారు.

## ఒలింపియాడ్ విజేతలకు మంత్రి స్వామి బహుమతులు అందజేత



**సింగరాయకొండ, మార్చి 17, ప్రభాతవార్త**
ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్ లెవెల్-2 పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి చేతులు మీదుగా బహుమతులు ప్రదానం చేశారు.మంగళవారం టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెంలోని మంత్రి నివాసంలో బహుమతి ప్రదాన కార్యక్రమం నిర్వహించారు.ఒంగోలులో నిర్వహించిన జాతీయ స్థాయి పరీక్షల్లో సింగరాయకొండ శ్రీచైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు రాణించారు. 6వ తరగతి విద్యార్థి మునగపాటి రుత్విక్ గ్రాండ్ ప్రైజ్‌గా ల్యాప్‌టాప్ సాధించగా, 3వ తరగతి విద్యార్థి తోట నిఖిలేష్ యాదవ్ మొదటి బహుమతిగా ట్యాబ్ అందుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లక్ష్మణ్, డీన్ శ్రీనివాసరావు, ప్రైమరీ ఇన్‌చార్జ్ అమరవేణి, ఏవో మధుబాబు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి బంగారు తొడుగుకు రూ.1,51,116 విరాళం



**కనిగిరి, మార్చి 17, ప్రభాతవార్త**
కనిగిరి నియోజకవర్గంలో పామూరు పట్టణంలో వెలసి ఉన్న శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానానికి బంగారు తొడుగు తయారీ కోసం వడ్లమూడి నాగేంద్రర రావు రూ.1,51,116లను విరాళంగా అందజేశారు. ఈ విరాళాన్ని కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు బైరెడ్డి జయరామిరెడ్డి సౌజన్యంతో సమర్పించారు. ఈ సందర్భంగా దేవస్థానం గౌరవ అధ్యక్షుడు బైరెడ్డి జయరామిరెడ్డి, దేవస్థానం చైర్మన్లు కావిటి వెంకట సుబ్బయ్య, గుత్తి వెంకట రాజా, వడ్లమూడి నాగేంద్రరావును దుశ్శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గండిపాలెం ప్రాజెక్టు మాజీ చైర్మన్ సుంకర సత్యం, మోపాడు గ్రామ టీడీపీ అధ్యక్షుడు మోరబోయిన గిద్దయ్య యాదవ్, మోపాడు రిజర్వాయర్ ఫిషర్మెన్ కమిటీ మాజీ అధ్యక్షులు కౌలూరి ఖాజా రహమతుల్లా, కాకర్ల బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు ఉగాది శుభాకాంక్షలు

## - బోయళ్ళ మల్లిఖార్జున



**కనిగిరి, మార్చి 17, ప్రభాతవార్త**
మార్కాపురం జిల్లాలోని యుటీఎఫ్ ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయ కుటుంబ సభ్యులకు శ్రీపరాభవ నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలను యుటీఎఫ్ జిల్లా కౌన్సిలర్ బోయళ్ళ మల్లిఖార్జున తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది పండుగ ప్రతి ఇంట ఆనందం,ఆరోగ్యం,ఐశ్వర్యం తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు చేస్తున్న సేవలు సమాజానికి ఎంతో విలువైనవని, భవిష్యత్ తరాల నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. జిల్లాలోని యుటీఎఫ్ ఉపాధ్యాయులు,వారి కుటుంబ సభ్యులు కొత్త సంవత్సరంలో సుఖ సంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటూ ఉగాది పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

## - ఇఫ్తార్ విందులో మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి

**సింగరాయకొండ, మార్చి 17, ప్రభాతవార్త**
మైనార్టీ ముస్లింల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని షాదీఖానాలో ఏర్పాటు చేసిన రంజాన్ ఇఫ్తార్ విందులో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, మారిటైమ్ బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య ముఖ్య అతిదులుగా హాజరయ్యారు.ముస్లింలతో కలిసి ప్రార్థనల్లో పాల్గొన్న మంత్రి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ ముస్లిం మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఈ ఏడాది బడ్జెట్‌లో రూ.6,090 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.ఇమామ్‌లు, మోజామ్‌లకు పెండింగ్ గౌరవ వేతనాలుగా రూ.45 కోట్లు విడుదల చేసినట్లు చెప్పారు. ఉర్దూ ఘర్, షాదీఖానాల నిర్మాణాలకు రూ.2.85 కోట్లు మంజూరు చేశామని వెల్లడించారు.అమరావతిలో హజ్ హౌస్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని, వక్ఫ్ బోర్డు ఆస్తుల పరిరక్షణకు చర్యలు చేపట్టామని తెలిపారు. హజ్ యాత్రకు వెళ్లే పేదలకు ఆర్థిక సాయం అందిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ సిహెచ్ హజరత్తయ్య, ముస్లిం సోదరులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కరూర్ వైశ్య బ్యాంక్ వార్షికోత్సవం సందర్భంగా ఉచిత కంటి వైద్య శిబిరం



**కనిగిరి, మార్చి 17, ప్రభాతవార్త**
కరూర్ వైశ్య బ్యాంక్ కనిగిరిశాఖ 3వ వార్షికోత్సవం సందర్భంగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని నరసరావుపేటకు చెందిన డాక్టర్ రామలింగారెడ్డి కంటి ఆసుపత్రి వైద్యులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ప్రజలు,ఖాతాదారులు పెద్ద సంఖ్యలో పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి వైద్యులు తగినసూచనలు ఇచ్చారు.150మంది పరీక్ష చేయించుకున్నారు. 25 మందికి శస్త్ర చికిత్స అవసరం ఉంది. వారికి ఉచితంగా రవాణా కల్పించి ఉచితంగా శస్త్ర చికిత్స అందించనున్నారు. శిబిరం విజయవంతంగా నిర్వహించినందుకు నిర్వాహకులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ సుమంత్ సాతులూరి, అసిస్టెంట్ మేనేజర్ శ్రీకాంత్ గోరంట్ల, క్లర్క్ రమేష్ బలభద్రుని, రాలి నాగేశ్వరరావు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉగాది శుభాకాంక్షలతో వైసీపీ విజయంపై నమ్మకం

## - పైడాల రామ్మోహన్‌రెడ్డి



**కనిగిరి, మార్చి 17, ప్రభాతవార్త**
శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని కనిగిరి నియోజకవర్గ ప్రజలకు కనిగిరి మున్సిపాలిటీ వైసీపీ ప్రచార కమిటీ అధ్యక్షుడు పైడాల రామ్మోహన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది పండుగ ప్రతి ఇంట ఆనందం, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం తీసుకురావాలని ఆకాంక్షించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో తిరిగి ప్రజా సంక్షేమ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. రానున్న 2029 ఎన్నికల్లో వైసీపీ ఘన విజయం సాధించి, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే కనిగిరి నియోజకవర్గంలో వైసీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ ఎమ్మెల్యేగా గెలిచి, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. కనిగిరి నియోజకవర్గ ప్రజలందరికి ఉగాది పండుగ శుభంగా జరగాలని, కొత్త సంవత్సరంలో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని పైడాల రామ్మోహన్‌రెడ్డి ఆకాంక్షించారు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## నిబంధనలు పాటించాలి.ఉల్లంఘిస్తే చర్యలుసిఐ హాజరత్తయ్య హెచ్చరిక



**సింగరాయకొండ, మార్చి 17, ప్రభాతవార్త**
ఆటో చోదకులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని సిఐ సి.హెచ్.హాజరత్తయ్య హెచ్చరించారు.మంగళవారం పోలీస్ సర్కిల్ కార్యాలయంలో ఆటో డ్రైవర్లు, వాహనదారు లకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారులపై వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఆటో డ్రైవర్లులైసెన్స్, ఇన్సూరెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని,ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని తెలిపారు. ప్రత్యేక గుర్తింపుగా యూనిఫాం చొక్కా ధరించాలని సూచించారు. ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదన్నారు.ప్రతి డ్రైవర్ వెనుక కుటుంబం ఉందని గుర్తుంచుకుని బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ట్రంక్ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా జాగ్రత్తగా వాహనాలు నడపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్ల సంఘం అధ్యక్షుడు ఎస్.కె. జిలానీ పాల్గొన్నారు.

# వెంకటరావుకు చింతలపూడి పరామర్శ



**అద్దంకి ,మార్చి 17,ప్రభాతవార్త**
వైసిపి నాయకులు మాజీ సర్పంచ్ కొల్లి వెంకటరావు మోకాళ్ళ శస్త్రచికిత్స చేయించుకోగ,అద్దంకి వైసిపి ఇన్‌చార్జి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ మంగళవారం అద్దంకిలోని వారి గృహానికి వెళ్ళి పరామర్శించారు. ఆయన వెంట కొరిసపాడు మండల వైసిపి కన్వీనర్ పాలపర్తి శ్రీధర్, స్థానిక నాయకులు మోటుపల్లి శివరామకృష్ణ ప్రసాద్ తదితరులు వున్నారు.

## లక్ష్మీనారాయణ భౌతికకాయానికి చింతలపూడి నివాళి



**కొరిసపాడు , మార్చి 17,ప్రభాతవార్త**
మండల కేంద్రమైన కొరిసపాడు గ్రామంలో అంబేద్కర్ నగర్‌కు చెందిన కసుకుర్తి లక్ష్మీనారాయణ మంగళవారం మృతిచెందగా ఆయన భౌతిక కాయానికి అద్దంకి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి,తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఆయన వెంట మండల పార్టీ కన్వీనర్ పాలపర్తి శ్రీధర్, స్థానిక నాయకులు వున్నారు.

## ఇమామ్‌లకు వస్త్ర బహుకరణ



**అద్దంకి, మార్చి 17, ప్రభాతవార్త**
పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని మణికేశ్వర గ్రామంలో మసీదు ఇమామ్‌లకు, మౌజన్‌లకు గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నూతన వస్త్రాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షులు కరిముల్లా, షేక్ బడావలి, రఫీ, పాంటింగ్, మస్తాన్‌వలి, చాంద్‌బాషా, బుజ్జి మసీదు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభ చందా దారులకు ఘన సత్కారం

## - స్వామి వారి శేష వస్త్రం, ప్రసాదాలు బహుకరణ





**అద్దంకి , మార్చి 17,ప్రభాతవార్త**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన సింగరకొండ శ్రీ లక్ష్మీనరసింహా స్వామి, శ్రీ ప్రసన్నాంజనేయస్వామి 71వ వార్షిక తిరునాళ్ళ సందర్భంగా అద్దంకి పట్టణ పార్టీ ఆధ్వర్యంలో విద్యుత్ ప్రభను ఏర్పాటు చేశారు. 16వ రోజున మంగళవారం ప్రభ కమిటీ, పట్టణ పార్టీ ఆధ్వర్యంలో సింగరకొండలోని వేమారెడ్డి సేవా సమితి రెడ్ల సత్రంలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రభకు చందాలు అందించి, తిరునాళ్ళనువిజయవంతం చేసేందుకు సహకరించిన, చందదారులను అందరినీ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చందదారులకు స్వామి వారి శేష వస్త్రం, ప్రసాదాలను అందించారు. ముందుగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరు అయిన డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్‌చే పట్టణ పార్టీ,ప్రభ నిర్వహణ కమిటీల ఆధ్వర్యంలో సత్కారాలు చేయించారు. చివరిగా ప్రభకు అత్యధికంగా చందా ఇచ్చిన ఇన్‌చార్జి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్‌ను ఘనంగా సత్కరించారు.

## రాబోయే మున్సిపల్ ఎన్నికలలో అద్దంకిలో వైసిపి సత్తా చాటాలి

### - డాక్టర్ చింతలపూడి



**అద్దంకి, మార్చి 17, ప్రభాతవార్త**
అద్దంకి మున్సిపాలిటీలోని వైసిపి పాలక పక్ష సభ్యులను ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికిన సందర్భంగా నిర్వహించిన సభకు అద్దంకి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ ముఖ్య అతిధిగా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా అశోక్‌కుమార్ మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికలలో అద్దంకిలో వైసిపి సత్తా చాటాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సభ కేవలం మున్సిపల్ వైసిపి కౌన్సిలర్‌ల వీడ్కోలు సభ మాత్రమే కాదని, రాబోయే ఎన్నికలకు సన్నదం అయ్యే సభ అని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత అధికార పార్టీని, రాబోయే మున్సిపల్ ఎన్నికలలో అద్దంకిలో ఓడించాలని, ఆయన పిలుపునిచ్చారు. ఏ పరిస్థితులు ఎదురైన ప్రతి వార్డులో నామినేషన్ వేయించే బాధ్యతను తాను తీసుకుంటానని, చింతలపూడి పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికలలో విజయం అనంతరం అద్దంకిలో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటుకు ప్రభుత్వం నుండి సహకారం అందక పోయిన అద్దంకిలో ఏర్పాటుకు కృషిచేస్తాను అన్నారు. అవసరమైతే నా స్వంత నిధులతో నైనా ఆసుపత్రి నిర్మించి, పేదలకు వైద్యసేవలు అందుబాటులోకి తెస్తానని అన్నారు. 2029 సాధారణ ఎన్నికలు సమయం కంటె ముందుగానే రానున్నాయని, మున్సిపల్ ఎన్నికలలో అధికారపార్టీని ఓడించి, మున్సిపాలిటీని కైవసం చేసుకోవాలని డాక్టర్ చింతలపూడి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు, పట్టణ, మండల పార్టీ కన్వీనర్‌లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మలినేని కళాశాలలో జాతీయ స్థాయి విహంగ్ ఉత్సవాలు

### - టెక్నో-కల్చరల్, క్రీడా పోటీలు





**సింగరాయకొండ, మార్చి 17, ప్రభాతవార్త**
మండలంలోని కనుమళ్ల గ్రామంలోని మలినేని సుశీలమ్మ మహిళల ఇంజినీరింగ్ కళాశాలలో "విహంగ్-2026" పేరుతో జాతీయ స్థాయి టెక్నో-కల్చరల్,క్రీడా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మారి టైమ్ బోర్డు చైర్మన్ దామచర్లసత్య, మాజీ డిజిపి మాలకొండయ్య, పాత సింగరాయకొండ శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం చైర్మన్ సన్నీ బోయిన మాలకొండయ్య,డాక్టర్ ప్రకాష్ చావ్లా, డాక్టర్ రాంబాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని మలినేని విద్యసంస్థల చైర్మన్ పెరుమాళ్ళు అధ్యక్షతన నిర్వహించారు. జాతీయ స్థాయిలో నిర్వహించిన విహంగ్ ఉత్సవాలులో విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటారు.ఈ కార్యక్రమం లో మాజీ డీజీపీ డా. మాలకొండయ్య మాట్లాడుతూ యువతలో సృజనాత్మకత, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాల పెంపుకు ఇలాంటి ఉత్సవాలు దోహదపడతాయని అన్నారు. గౌరవ అతిథి, ఏపీ మెరిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య సాంకేతిక పరిజ్ఞానం సమాజాభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు.అనంతరం ఫెస్టివల్‌లో పేపర్, పోస్టర్ ప్రెజెంటేషన్లు, నృత్యం, మైమ్ వంటి సాంస్కృతిక కార్యక్రమాలు, ఖోఖో, కబడ్డీ క్రీడలు నిర్వహించారు.ఈ పోటీలలో విజేతలకు సత్య చేతులు మీదుగా బహుమతులు అందజేశారు.సాయంత్రం ప్రత్యేక ఆకర్షణగా గాయకులు ప్రవీణ్‌కుమార్ కొప్పోలు, ఐశ్వర్య గానంతో సంగీత కార్యక్రమం ప్రేక్షకులను అలరించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ భైరపునేని మోహన్ రావు,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్సిపల్ పాలకమండలి వైసిపి సభ్యులకు ఘనంగా వీడ్కోలు

## సింగరకొండలో చింతలపూడి ఆధ్వర్యంలో ఆత్మీయ సత్కారం

**అద్దంకి, మార్చి 17,ప్రభాతవార్త**
అద్దంకి మున్సిపల్ పాలకమండలిలోని వైసిపి సభ్యులకు మంగళవారం సింగరకొండలోని వేమారెడ్డి సేవా సమితి సత్రంలో అద్దంకి పట్టణ వైసిపి ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సభకు ముఖ్య అతిధిగా హజరైన వైసిపి ఇన్‌చార్జి డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్ పాలకమండలి వైసిపి సభ్యులను ఒక్కొక్కరిని కుటుంబసమేతంగా ఘనంగా సత్కరించారు. 5 ఏళ్ళ పాటు పాలకమండలి అధికార పక్ష సభ్యులుగా కొనసాగి మంగళవారంతో పదవీకాలం ముగిసిన వారందరినీ సత్కరించారు. ముందుగా వైస్ చైర్మన్ కన్నెబోయిన అనంతలక్ష్మి వీరయ్య, గుంజి కోటేశ్వరరావు, బాలు,జబ్బారు, మేడం రమణ గోపాలరెడ్డి, వైకుంఠ సుబ్బరావమ్మ, కోఆప్షన్ సభ్యులు మస్తాన్, సైదులు, బాషా దంపతులను ఘనంగా సత్కరించి, 5ఏళ్ళపాటు మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించిన అందుకు వీరిని అభినందిస్తూ వీడ్కోలు పలుకుతూ సన్మానించి, చింతలపూడి అశోక్‌కుమార్ మెమోంటోలను అందజేసి అభినందించారు.





### ఎంపీని కలిసిన నల్లరేగడి నేలల

# పొగాకు రైతుల సంక్షేమం సంఘం రైతులు

**ఒంగోలు, ప్రభాతవార్త**
పొగాకు ఉత్పత్తులపై విధించిన పన్నుపై మరో పన్నును తగ్గించమని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డిని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన నల్లరేగడి నేలల పొగాకు రైతుల సంక్షేమ సంఘం రైతులు. ఇప్పటికే పలు దఫాలుగా సహచర పార్లమెంట్ సభ్యులతో కలిసి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ని కలిసి జరిగే నష్టాన్ని వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. సిగరెట్ల ఉత్పత్తి దారులతో పాటు, ఎగుమతి దారులు కేంద్ర మంత్రిత్వ శాఖ అధికారులను కలిసి జరిగే ఇబ్బందిని ఇప్పటికే వివరించడం జరిగిందన్నారు. ఈ నెల 25 నుంచి వేలం ప్రక్రియ ప్రారంభం అవుతుందని కర్నాటక పరిస్థితి చూస్తు మాకు ఆందోళన కలుగుతుందని రైతులు ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. మళ్లీ ఢిల్లీ వెళ్లి సహచర పార్లమెంట్ సభ్యులతో కలిసి కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు.


# CLISSIFIED

**డాక్యుమెంట్లు పోయినవి**

కొండపాటి దివ్య తండ్రి కొండపాటి జీవరత్నం అనునేను మాస్థలం డాక్యుమెంట్ నెం.8348/ 2019 తీసుకోని ఆటోలో నేను గత నెల 28న ఎస్ఎస్‌వి కాలనీ నుండి దర్శి గడియార స్తంభం సెంటర్‌కి పోవుమార్గం మధ్యలో ఎక్కడో పోయింది. కావున ఇవి దొరికిన ఎడల మాకు తెలియజేయ గలరు. మా చిరునామా:కొండపాటి దివ్య,డోర్‌నెం.1-154,అద్దంకి రోడ్,యస్ఎస్వీ కాలనీ, దర్శి. సెల్:9948902883



## సిఎస్‌తో ఎన్‌డిసి ప్రతినిధి బృందం భేటీ

సచివాలయం, మార్చి 17 ప్రభాతవార్త: న్యూఢిల్లీలోని నేషనల్ డిఫెన్స్ కళాశాలకు చెందిన ఎంవి పటేల్ నేతృత్వంలో 16మంది ప్రతినిధులతో కూడిన బృందం మంగళవారం ఏపి సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్‌తో భేటీ అయింది. నేషనల్ డిఫెన్స్ కళాశాల ప్రతినిధి బృందం ప్రతి ఏటా వారి కోర్సు అధ్యయనంలో భాగంగా దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో జరుగుతున్న అభివృద్ధి ఇతర అంశాలను అధ్యయనం చేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా ఈ బృందం ఏపిలోని విశాఖపట్నం స్మార్ట్ సిటి అభివృద్ధి, అమరావతి ప్రజా రాజధాని అభివృద్ధి తదితర ప్రాంతాలను నేరుగా సందర్శించి అక్కడ జరిగే అభివృద్ధిని అధ్యాయనం చేయనుంది. ఎన్‌డిసి బృందం సిఎస్‌తో భేటి అయి నూతన రాజధాని నిర్మాణంలో ఎదురవుతున్న సవాళ్ళను ప్రభుత్వం అదిగమిస్తూ నిర్మాణ పనులను ఏవిధంగా ముందుకు తీసుకెళుతుందీ సీఎస్‌ను అడిగి తెలుసుకు న్నారు. ఈ సమావేశంలో బ్రిగేడియర్లు ఇంతియాజ్ అహ్మద్‌ఖాన్, కిష్టకాంత్ శర్మ, రోహిత్ చలపతి, బినేష్‌కుమార్ పాండా, రవీంద్ర సింగ్ చేమ, బ్రిగేడి యర్ జనరల్ సెబ్బదే దూబా యిన్నిసో కమాండర్ జతిన్ సింగ్, ఎయిర్ కమాండర్ అలెగ్జాండర్ మాథ్యూ, కల్నల్ అజయ్ గురుంగ్, కీనెత్ ఆర్ హెర్రింగ్ డైనెలతోపాటు ప్రియంవదా శర్మ, డిఐడి అరుణ్‌సింగ్, రాజశేఖర్ ఎన్, లెఫ్టినెంట్ కల్నల్ జమ్‌షిద్ ఖలిలోవ్ తదితర ప్రతినిధి బృందం ఉన్నారు.

## శ్మశానవాటికల్లో పరిస్థితులపై అధ్యయనం

విజయవాడ, మార్చి 17 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలోని శ్మశానవాటికల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని అవసరం మేరకు కొత్తవాటిని ఏర్పాటు చేయాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతస్థాయి కమిటీని నియమించింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి చైర్మన్‌గా వ్యవహరించే ఈ కమిటీలో పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి మెంబర్ కన్వీనర్ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి, భూపరిపాలన ప్రధాన కమిషనర్లు సభ్యులుగా ఉంటారు. రాష్ట్రవ్యాప్తంగా శ్మశానవాటికలు ప్రస్తుతం ఏ స్థితిలో ఉన్నాయి? మౌలిక వసతుల పరంగా అక్కడున్న లోటుపాట్లేంటి? అదనంగా శ్మశానవాటికల అవసరం ఎక్కడుంది? సౌకర్యాల కల్పన కొత్తవి ఏర్పాటుకు ఎంత నిధులు అవసరం? వంటి అంశాలను ఈ కమిటీ క్షుణ్ణంగా పరిశీలించి ప్రభుత్వానికి నివేదిస్తుంది. దాని ఆధారంగా హైకోర్టుకి ప్రభుత్వం నివేదిక సమర్పిస్తుంది. భవిష్యత్తు అవసరాలకు తగ్గట్టు శ్మశానవాటికల ఏర్పాటు , వాటిలో కనీస సౌకర్యాల కల్పన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని హైకోర్టు ఇటీవల తేల్చిచెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లు, గ్రామ పంచాయతీల పరిధిలో శ్మశానవాటికల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని కోరుతూ విజయవాడలోని గుణదలకు చెందిన అసిస్టెంట్ ఇంజనీర్ పి.ప్రమోద్ హైకోర్టులో పిల్ వేశారు. దాన్ని విచారణకు స్వీకరించిన హైకోర్టు నివేదిక సమర్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.



## రాష్ట్రాభివృద్ధే కూటమి ప్రభుత్వం ధ్యేయం

తిరుపతి హెల్త్, మార్చి 17 ప్రభాతవార్త: రాష్ట్రాభివృద్దే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తున్నదని, గత పాలనలో అభివృద్ధిని విస్మరించారని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి దర్శనపు శ్రీనివాస్ చెప్పారు. ప్రభుత్వం కంపెనీల కోసం విశాఖపట్నం రాజధాని ప్రాంతాలలో భూములు కేటాయిస్తే తిరుపతి పార్లమెంటు సభ్యులు గురుమూర్తి కంపెనీలకు భూములు కేటాయించడానికి వ్యతిరేకిస్తూ హైకోర్టును ఆశ్రయించారని, హైకోర్టు గురుమూర్తికి చివాట్లు పెట్టిన సంగతి అందరికీ తెలుసు అన్నారు. జగన్మోహన్ రెడ్డి తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఉమ్మడి గుంటూరు జిల్లా దాచేపల్లిలో రైతుల నుంచి కొన్ని వేల ఎకరాలు సరస్వతి సిమెంట్ ఫ్యాక్టరీ కోసం తీసుకొని అక్కడ చిన్న ఇటుక రాయి కూడా పెట్టలేదని, భూములు ఇచ్చిన రైతులకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీని తుంగలో తొక్కిన చరిత్ర మీ నాయకుడిది అని పేర్కొన్నారు. ఇప్పటికీ 17 సంవత్సరాల కావస్తున్న వాటిపైన ఎందుకు కోర్టుకు వెళ్లలేదు అని గురుమూర్తిని సూటిగా ప్రశ్నిస్తున్న అన్నారు. చంద్రబాబు సహకారంతో రాష్ట్రం అభివృద్ధివైపు అడుగులు వేస్తుంటే, జగన్మోహన్ రెడ్డి దళితులను ద్రోహులుగా చిత్రీకరించే కార్యక్రమం చేస్తున్నారని మండిపడ్డారు. అభివృద్ధికి ఆటంకం కలిగించే జగన్మోహన్ రెడ్డి ఆలోచన విధానంలో ఎస్సీ రాజకీయ నాయకులు బలి కావద్దని గురుమూర్తికి సూచించారు. కేంద్రం రాష్ట్రానికి ఎన్నో విధాలుగా ఆర్థిక సహాయం చేస్తుందని, మోడీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కి అండగా ఉంటుందని శ్రీనివాస్ తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి విష్ణువర్ధన్, బిజెవైఎం జిల్లా అధ్యక్షులు పార్థసారథి, మండల అధ్యక్షులు శరత్ కుమార్, బిజెవైఎం నాయకులు జయకృష్ణ, వెంకటకృష్ణ పాల్గొన్నారు.

# ఆత్మకూరు మున్సిపాల్టీని నంబర్ వన్‌గా తీర్చిదిద్దుతాం

**● ఎన్నికల హామీలన్నీ కూటమి ప్రభుత్వం అమలు చేస్తోంది ● రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**

ఆత్మకూరు (నెల్లూరు), మార్చి 17 ప్రభాతవార్త: ఆత్మకూరు మున్సిపాల్టీని నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతామని అందుకు అన్ని రకాల ప్రత్యేక శ్రద్ధతో కృషి చేస్తామని, అందరి సమిష్టి సహకారం అవసరమని రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో తుది కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్‌చైర్మెన్లు, కౌన్సిలర్ల పదవి గడువు ముగియడంతో చివరి సమావేశం నిర్వహించి 32 గదుల అద్దె నిర్ధారణ, నాలుగు కోట్లతో నిర్మిచనున్న సిమెంటు రోడ్లు, సైడు కాలువల నిర్మాణాలకు కౌన్సిల్ ఆమోదం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్ళపాటు సేవలందించిన మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లుకు వీడ్కోలు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా జీవితంలో కొనసాగాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి తమవంతుగా సహకరించాలని కోరారు. ఆతకూరు బైపాస్ రోడ్డు విస్తరణ, నగరవనం, స్టేడియం, సిమెంటు రోడ్లు నిర్మాణం, సైడ్ కాలువల నిర్మాణంం తదితర పనులు జరుగుతున్నాయన్నారు. ఆత్మకూరును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు మరిన్ని ప్రణాళికలను సిద్ధం చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి నిధులు సాధించేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నామన్నారు. పదవీకాలం ముగుస్తున్న సందర్భంగా ఆత్మకూరు చైర్‌పర్సన్ గోపవరం వెంకటరమణమ్మ, వైస్ చైర్మెన్‌లు డాక్టర్ కోడూరు శ్రావణ్‌కుమార్‌రెడ్డి, సర్దార్, కౌన్సిలర్లు కొప్పోలు రమాదేవి, దగ్గుబాటి శివకోటారెడ్డి, పొడమేకల పెంచలయ్య యాదవ్, గందళ్ళ వేణు, పుచ్చలపల్లి రాధిక, షేక్ మహబూబ్‌బాషా సూరా భాస్కర్‌రెడ్డి,



మొలబంటి రాజశేఖర్, గౌస్‌బాషా, మాదాల శ్రీనివాసులు నాయుడు, చెరుకూరు కామాక్షయ్య నాయుడు, టి.తిరుపతమ్మ, జి.సంధ్య, తుమ్మల త్రివేణి, సయ్యద్ నౌషాద్‌బేగం, దిల్షాద్ బేగంలను మంత్రి ఆనం సన్మానించారు. మున్సిపాల్టీ తరపున కమీషనర్ సి.గంగాప్రసాద్ ఆధ్వర్యంలో చైర్‌పర్సన్, వైస్‌చైర్మెన్లు, కౌన్సిలర్లను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, టిడిపి నాయకుడు తాళ్ళూరు గిరినాయుడు, రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, కార్పోరేషన్ల డైరెక్టర్లు అబ్బూరి రమేష్‌నాయుడు,కంచర్ల మాధవి, టిడిపి నాయకులు పరిటాల సత్యనారాయణ, ఎల్.వి.రమణయ్య, దోర్నాదుల సురేష్‌బాబు, ఇందూరు వెంకటరమణారెడ్డి, తోడేటి వెంకటయ్య, రేష్మ, రబ్బాని, నాగులూరు చిన్నబ్బయ్య, తోట సందీప్, కాపా వెంకటసుబ్బయ్య, కొప్పోలు చిన్నపరెడ్డి, హయత్‌బాషా, కాటంరెడ్డి నర్సింహారెడ్డి, మునగపాటి సునీత, వైసిపి నాకులు సయ్యద్ జమీర్‌బాష, ముజీబుల్లా, నోటి వినయ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి కుటుంబానికి అండగా ఉంటున్నాం: మంత్రి ఆనం

సంగం (నెల్లూరు), మార్చి 17 ప్రభాతవార్త: ఇచ్చిన మాటను నిలబెట్టుకొని, అన్నదాతలకు ఏడాదికి 20 వేలు చెప్పినట్టు ఇస్తు, ప్రతి కుటుంబానికి అండగా ఉంటున్నామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. సంగం మండలం అన్నారెడ్డిపాళెం గ్రామంలో రైతన్న మీకోసం, మీ భూమి మీ హక్కు కార్యక్రమాల్లో పాల్గొన్న సందర్భంగా మొదట పార్టీ జెండాను ఎగుర వేశారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతు అన్నారెడ్డిపాళెం గ్రామంలో 1.68 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేసుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ హామిలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొని వచ్చాయని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామిని నిలబెట్టుకుందని అన్నారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి, కిమ్స్ హాస్పటల్ డైరక్టర్ తాళ్లూరు గిరినాయుడుకి నాయకులు మొట్ట విజయకృష్ణారెడ్డి, దువ్వూరు సహకార సంఘం ప్రెసిడెంట్ బండా హరికిషోర్‌రెడ్డి, పొనకా హజరత్‌రెడ్డి తదితరులు ఘన స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి, ఆత్మకూరు ఆర్‌డిఒ పావనీ, ఎడిఎ అనిత, తహసిల్దారు సోమ్లా నాయక్, ఎంపిడిఒ షాలెట్, మండల పార్టీ అధ్యక్షులు బాణా శ్రీనివాసులురెడ్డి, సంగం సహకారం సంఘం ప్రెసిడెంట్ గుండ్ల శ్రీనివాస్‌యాదవ్, నీటి సంఘం అధ్యక్షులు సూరా శ్రీనివాసులురెడ్డి, వెంగారెడ్డిపాళెం సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి, మక్తాపురం నాయకులు మోహన్‌రెడ్డి, అన్నారెడ్డిపాళెం యూత్ నాని, చరణ్, చవ్వల రమేష్, సతీష్, జనసేన నాయకులు పూసాల శ్రీదర్, దేగల నిరంజన్, నాగిశెట్టి శ్రీనివాసులు, బాను, జెండాదిబ్బ నాయకులు కంచర్ల నారాయణ నాయుడు, పర్వతాల వెంకటరత్నం, మండల తెలుగు యువత నాయకులు పెంచలయ్య, జబ్బార్, కంచర్ల నరేష్ చౌదరి, మర్రిపాడు నాయకులు జనార్దన్‌రెడ్డి, శ్రీహరిరెడ్డి, ఆత్మకూరు మార్కెటింగ్ చైర్మన్ జనార్దన్ నాయుడు, డైరక్టర్ ఉక్కాల శ్రీనివాసులు, పంచాయితీరాజ్ డిఇ సుధాకర్‌రెడ్డి, పంచాయితీరాజ్ ఏఇ మల్లికార్జున, ట్రాన్స్ ఏడి సతీష్, ట్రాన్స్‌కో ఏఇ మన్మదరావు, అగ్రికల్చర్ ఏఇ శశిధర్, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# సాగర్ డిఫెన్స్.. మత్స్యకారులకు వరం



### రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర

నెల్లూరు కలెక్టరేట్, మార్చి 17 ప్రభాతవార్త: జువ్వలదిన్నె వద్ద సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ ప్రైవేట్ కంపెనీ వల్ల మత్స్యకారులకు ఎలాంటి ఇబ్బంది ఉన్నట్లయితే ప్రభుత్వం వాటిని ముందుండి పరిష్కరిస్తుందని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగిన మత్స్యకారులు, అధికారులతో ముఖాముఖిలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం మంత్రి కొల్లు రవీంద్ర పాత్రికేయులతో మాట్లాడుతూ సమస్యలు ఏమైనా స్థానిక నాయకుల సహకారాలతో ప్రభుత్వం దృష్టికి తీసుకొని వచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ ప్రైవేట్ కంపెనీ ఏర్పాటు వల్ల మత్స్యకారులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందిని, మత్స్య సంపద ఎక్కడ ఉన్నది, సైక్లోన్, అల్ప పీడనాల వల్ల సముద్రంలో ఇరుక్కొన్న వారిని రక్షించవచ్చని తెలిపారు. ఉత్సాహం, తపన నేర్చుకోవాలనే దృక్పదం ఉన్న స్థానిక యువతకు ఉపాధి అవకాశం ఉంటుందన్నారు. సుమారు 114 ఎకరాలలో హార్బరును ఏర్పాటు చేయడం జరిగిందని, ముందు చూపుతోనే అనుబంధ పరిశ్రమలు ఏర్పాటుకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. 20 పాయంట్ల పాలసి అమలు ద్వారా రాష్ట్రానికి మరిన్ని పరిశ్రమలు రానున్నాయన్నారు. శాసన మండలి సభ్యులు బీదా రవిచంద్ర మాట్లాడుతూ సుదీర్ఘ పోరాటం తరువాత కృష్ణపట్నం పోర్టుకు ప్రత్యామ్నాయంగా జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బరు ఏర్పడిందన్నారు. సుమారు రూ.288 కోట్లతో హార్బరు ఏర్పాటు చేశామన్నారు.

స్థానిక శాసన సభ్యులు కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ కావలి నియోజికవర్గ మత్స్యకారులకు మంచి ఆస్తి జువ్వల దిన్నె హార్బరు అని కొనియాడారు. దళారులతో నిమిత్తం లేకుండా మార్కెటింగ్‌కు అవకాశం ఉంటుందన్నారు. విపత్తుల సమయంలో తప్పి పోయిన మత్స్యకారులను రక్షించుకొనే అవకశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తొలుత మత్స్య శాఖ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హార్బరు విశేషాలను తెలియచేసారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు బల్లి కళ్యాణ చక్రవర్తి, రాం గోపాల రెడ్డి, షిప్ యార్డ్ చైర్మన్ సత్య, డిప్యూటి మేయర్ రూప్ కుమార్ యాదవ్, కోటం రెడ్డి గిరిధర్ రెడ్డి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# అమరావతిలో కాంట్రాక్టర్లకు సులభరీతిన ఇసుక

**- భూగర్భ వనరులు, గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా**

విజయవాడ, మార్చి 17 ప్రభాతవార్త ప్రతినిధి: అమరావతి పనుల పురోగతిలో అంతర్భాగమైన కంకర, ఇసుక, మట్టి వంటివి గుత్తేదారులకు సులభరీతిన లభించేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నదని భూగర్భ వనరులు, గనులు, అబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి, తిరుపతి ఆర్థిక మండలి సిఇఓ ముఖేష్ కుమార్ మీనా అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయిడు అదేశాల మేరకు అన్ని రకాల మైనింగ్ అనుమతుల విషయంలో పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తూ, నిబంధనల సరళీకరణను కూడా చేపట్టామన్నారు. సిఆర్డిఎతో కలిసి అమరావతి నిర్మాణ పనులకు సంబంధించి ప్రధాన గుత్తేదారులుగా ఉన్న ఎల్ అండ్ టి, మేఘా, ఎన్ సిసి, బిఎస్ సిపిఎల్, ఆర్ విఆర్ సంస్థల ప్రతినిధులతో మీనా మంగళవారం సచివాలయం వేదికగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మీనా మాట్లాడుతూ గుత్తేదారుల ఆకాంక్షల మేరకు సాధ్యమైనంత తక్కువ దూరంలోనే ఈ వనరులు లభించేలా చర్యలు చేపట్టామన్నారు. రానున్న రోజుల్లో ఇంకా ఎంతమేర గ్రావెల్, మట్టి, ఇసుక వంటివి అవసరం అవుతాయన్న దానిపై అంచనాలు సమర్పిస్తే తదనుగుణంగా ప్రణాళిక సిద్ధం చేస్తామని వివరించారు. కృష్ణా జిల్లాలో అటవీ అనుమతుల పరంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని గుత్తేదార్లు మీనా దృష్టికి తీసుకురాగా, కలెక్టర్ బాలాజీ నుండి వివరాలు తీసుకున్నారు. ఎట్టి పరిస్థితులలోనూ ప్రతి సమస్యకు పరిష్కారం చూపవలసిందేనని, సమస్యల పేరిట పనులు అగేందుకు వీలు లేదని స్పష్టం చేసారు. కలెక్టర్ల సదస్సులో సిఎం ఏమి సూచించారన్న దానిని పరిగణన లోకి తీసుకోవాలని, సమస్యలకు పరిష్కారం చూపేందుకే మనం ఉన్నామన్న విషయాన్ని గుర్తించాలని పేర్కొన్నారు.

సిఆర్‌డిఎ కమీషనర్ కన్నబాబు మాట్లాడుతూ మంచి మెటీరియల్ లభించాలంటే కొన్ని సందర్భాలతో దూరం వెళ్లవలసి రావాచ్చని గుత్తేదార్లు సహకరించాలని తెలిపారు. గుత్తేదార్లు మాట్లాడుతూ గతంతో పోల్చితే అనుమతులు వేగవంతం అయ్యాయని సంతోషం వ్యక్తం చేసారు. తమకు అవసరమైన కేటాయింపులు జరుగుతున్నాయని వివరించారు. సమావేశంలో భూగర్భ వనరులు, గనుల శాఖ సంచాలకులు చంద్రశేఖర్, సమీప జిల్లాల కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు ఈ హైబ్రిడ్ సమావేశంలో పాల్గొన్నారు.

## మహోన్నత సేవా పతకానికి సిఎం స్పెషల్ సెక్యూరిటీ ఆఫీసర్ ఎంపిక



కె.మధుసూన్, గిరిబాబు

విజయవాడ, మార్చి 17 ప్రభాతవార్త ప్రతినిధి: ముఖ్య మంత్రి భద్రతా విభాగం స్పెషల్ సెక్యూరిటీ ఆఫీసర్ కె.మధుసూన్ మహోన్నత సేవా పతకానికి ఎంపికయ్యారు. సమర్థంగా విధులు నిర్వర్తిస్తున్నందుకు గానూ ఆయనకు ఈ పతకం లభించింది. విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన వారికి ఉగాది రోజున పతకాలు ప్రదానం చేయనున్నారు. 1996లో ఎస్ఐగా పోలీసు విదుల్లో చేరిన మధుసూధన్ నేడు డిఎస్పీగా పని చేస్తున్నారు. 2019 నుంచి చంద్రబాబుకు సిఎస్ఓగా విధులు నిర్వహిస్తున్నారు. మరోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు కాన్వాయ్ డ్రైవర్ ఎవిఎస్ గిరిబాబు కూడా ఉత్తమ సేవా పతకానికి ఎంపికయ్యారు. 1990లో ఏఆర్ కానిస్టేబుల్‌గా విదుల్లో చేరిన గిరిబాబు, ప్రస్తుతం ఏఆర్ ఎస్ఐగా ఉన్నారు. గత 15ఏళ్లుగా చంద్రబాబు కాన్వాయ్ వాహన డ్రైవర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు.

## 600 బస్తాలు రేషన్ బియ్యం సీజ్

**- ముగ్గురిపై కేసు నమోదు... వాహనం సీజ్**



కోవూరు (నెల్లూరు), మార్చి 17 ప్రభాతవార్త: కావలి నుంచి చెన్నైకు మినీ కంటైనర్‌లో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యంను విజిలెన్స్ పౌరసరఫ రాల అధికారులు పట్టుకున్నారు. కావలిలోని మాలకొండ స్వామి రైస్ ట్రేడర్స్ నుంచి 600 బస్తాల రేషన్ బియ్యాన్ని ఆపిల్ బ్రాండ్‌తో ముద్రించిన ప్లాస్టిక్ సంచులలో రీ సైక్లింగ్ చేసి తరలిస్తున్నారు. రాబడిన సమాచారం మేరకు విజిలెన్స్ అధికారులు, జిల్లా పౌర సరఫరాల అధికారులు కావలి నుంచి చెన్నై వైపు వెళ్తున్న టీఎన్ 03 ఏపీ 4000 నెంబర్ గల మినీ కంటైనర్‌ను ఆపి తనిఖీ చేశారు. ఇందులో ఆపిల్ బ్రాండ్‌తో ముద్రించిన 600 బస్తాల బియ్యం ఉంది. దీంతో సివిల్ సప్లయిస్ జిల్లా అధికారిణి లీలారాణి, విజిలెన్స్ సీఐ నర్సింహరావులు బియ్యాన్ని తనిఖీ చేయగా ఈ తనిఖీలో అవి రేషన్ బియ్యం అని నిర్ధారణ అయింది. బియ్యాన్ని లారీతో పాటు సీజ్ చేసి కోవూరులోని ఇనమడుగులో ఉన్న ఎంఎల్ఎస్ గోదాముకు తరలించారు. ఈ అక్రమ రవాణాకు సంబంధించి కావలిలోని శ్రీ మాలకొండస్వామి రైస్ ట్రేడర్స్ యాజమాని కె. మాధవరెడ్డి, లారీ యజమాని పి. యోగానంద్, డ్రైవర్ సి. ముత్తయ్యలపై కేసు నమోదు చేశామని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



గూడూరు (నెల్లూరు), మార్చి 17 ప్రభాత వార్త: స్థానిక గమ్మళ్లపాళెం ప్రాంతానికి చెందిన రఘు(35) అనే యువకుడు ఆసుపత్రి రోడ్డులోని ఓ ఫోటో ల్యాబ్లో పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో తన స్నేహితుడితో కలసి మోటార్ సైకిల్ పై బైపాస్ రోడ్డు వైపుకు వెళ్తుండగా, అదే సమయంలో సాయి బాబా గుడి సమీపంలో ఎదురుగా నడిచి వస్తున్న ఓ వ్యక్తిని తప్పించబోయి అదుపుతప్పి మోటార్ సైకిల్ రోడ్డుపై బోల్తా పడింది. దీంతో మోటార్ సైకిల్ వెనుక కూర్చుని ప్రయాణిస్తున్న రఘు కిందపడడంతో అక్కడిక్కడకే మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించి ఎస్ఐ తిరుపతయ్య కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఉగాది పురస్కార గ్రహీతలు వీరే

అనంతపురం, మార్చి 17 ప్రభాతవార్త బ్యూరో: ఈ ఏడాది ఉగాది పండుగను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం పలువురు ఉగాది పురస్కార గ్రహీతలను ఎంపిక చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 40 మందిని కళారత్న పురస్కార గ్రహీతలుగాను 124 మందిని ఉగాది పురస్కార గ్రహీతలుగాను రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. యువజన అభ్యుదయం, పర్యటక, సాంస్కృతిక శాఖ ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉగాది పురస్కారం గ్రహీతలను ఎంపిక చేస్తూ మంగళవారం ప్రకటించింది. కళారత్న అవార్డులను 40 మందికి ఇవ్వగా, శ్రీ సత్యసాయి జిల్లా నుంచి హస్తకళల కింద డి.శివమ్మ, చిత్తూరు జిల్లా నుంచి శిల్పకళ విభాగం కింద కొండవాని పురుషోత్తమయ్య (జక్కన్న)కు అవకాశం దక్కింది. గ్రంథాలయాలకు సేవ చేసినందుకు గ్రంథాలయ ఉద్యమకారులు చంద్రశేఖర కల్కూరి (కర్నూలు జిల్లా), అన్నమయ్య జిల్లా నుంచి అవదానం, సాహిత్యం కింద లోకా జగన్నాథశాస్త్రిలకు కళారత్న అవార్డులు దక్కాయి. ఇదే విధంగా 2026 సంవత్సరం నాటికి ఉగాధి పురస్కారాలు దక్కిన రాయలసీమ జిల్లాల వారిని పరిశీలిస్తే కర్నూలు జిల్లాకు చెందిన గద్వాల సోమన్నకు సాహిత్యంలో, నంద్యాల జిల్లాకు చెందిన డా.విడివి.రమణమూర్తికి సాహిత్యంలో, తిరుపతి జిల్లాకు చెందిన ఎం.శ్రీనివాస్, ధనుశ్రీకి భరతనాట్యం, కూచిపూడిలో ఉగాది పురస్కారాలు దక్కాయి. అనంతపురం జిల్లాకు చెందిన వసంత్‌కిరణ్ రాయసంకు కూచిపూడి భరతనాట్యంలోనూ, ఉరుముల సోమశేఖర్‌కు జానపదం, ఉరుములలోనూ, జర్నలిజంలో అమినేని రవిచంద్రకు ఉగాది పురస్కార గ్రహీతలుగా రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసింది.




ధ్వంసమైన పోలీసు వాహనం



ధ్వంసమైన టమోటాల ఆటో



అగంతుకుడిని తాళ్ళతో బందిస్తున్న పోలీస్, అగ్నిమాపక సిబ్బంది

# గంజాయి మత్తులో కర్ణాటక వాసి వీరంగం

**● పొలాల్లో మహిళలపై అనుచిత ప్రవర్తన ● కానిస్టేబుల్‌పై దాడి, పోలీసు వాహనంతో ఉడాయింపు ● అడ్డొచ్చిన వాహనాలను ఢీకొట్టి బీభత్సం ● వాహనం ఆగిపోవడంతో చెరువులోకి దూకిన దుండగుడు ● అగ్నిమాపక సిబ్బంది సహాయంతో వెలికితీసిన పోలీసులు ● ఆస్పత్రికి తరలింపు, కేసు నమోదు ● చిత్తూరు జిల్లా గంగవరంలో ఘటన**

గంగవరం, మార్చి 17 ప్రభాతవార్త: గంజాయి మత్తులో గంగవరంలో పోలీసు సబ్బందిని చితకొట్టి పోలీసు వాహనాన్ని తీసుకెళ్ళి ఓ ఆగంతుకుడు విధ్వంసకాండ సృష్టించిన సంఘటన చిత్తూరు జిల్లా గంగవరం మండలంలో చోటు చేసుకుంది. భార్యపై కోపంతో గంజాయి మత్తులో ఆగంతుకుడు పోలీస్ కానిస్టేబుల్‌ను బండరాయితో కొట్టి పోలీసు వాహనం నుండి పోలీసును కిందకు ఈడ్చిపడేసి పోలీసు వాహనాన్ని రహదారిపై అడ్డు వచ్చిన వాహనాలను గుద్దకుంటూ వెళ్తుండడంతో ప్రజలు తమ ప్రాణాలను అరచేతుల్లో పట్టుకుని ప్రాణాలను కాపాడుకున్నారు. వివరాల్లోకి వెళితే.. మంగళవారం ఉదయం 6 గంటల సమయంలో గంగవరం సమీపంలోని పంట పొలాల్లోకి ఓ అజ్ఞాత వ్యక్తి వచ్చాడు. పొలం పనులు చేసుకుంటున్న మహిళ రైతులు, వ్యవసాయ కూలీలతో చిత్ర విచిత్రంగా వ్యవహరిస్తూ అక్కడే ఉన్న గంగమ్మ ఆలయంలోని త్రిశూలం తీసుకుని అక్కడున్న వారిపై దాడికి ప్రయత్నించాడు. వెంటనే అప్రమత్తమైన వారు ఆగంతుకుడిని తరిమి వేశారు. ఆ ఆగంతకుడు అక్కడి నుండి 7.30 గంటలకు గంగవరం పెద్ద చెరువు సమీపంలోని వ్యవసాయ పొలాల్లోకి చొరబడి పంటను ధ్వంసం చేస్తూ అక్కడ వ్యసాయ పొలాల్లో పనులు చేసుకుంటున్న వారిపై కూడా దాడి చేయడానికి ప్రయత్నించడంతో వెంటనే అప్రమత్తమైన గంగవరం యువకులు స్పందించి పోలీసులకు సమాచారం అందించారు. యువకులు ఆగంతుకుడిని నువ్వు ఎవరు? ఎక్కడి నుంచి వచ్చావు? అని అడిగితే వారిని కన్నడ బాషలో నానా దుర్భాషలాడుతూ పక్కనే ఉన్న గంగవరం పెద్ద చెరువులోకి దూకేశాడు.

అక్కడి నుండి 8.45 గంటలకు దండపల్లె రోడ్డులోని దర్గా వద్దకు చేరుకున్నాడు. అక్కడ కూడా ప్రజలపైకి దాడులకు పాల్పడుతుండడంతో ఓ కానిస్టేబుల్ పెట్రోలింగ్ వాహనంతో వచ్చాడు. ఆ దుండగుడిని అదుపులోకి తీసుకుకోవడానికి ప్రయత్నించగా, దుండగుడు బండరాయితో కానిస్టేబుల్ తలపై దాడి చేసి పోలీసు వాహనాన్ని మెరుపు వేగంతో దండపల్లె రోడ్డు మీదుగా పలమనేరు- మదనపల్లె జాతీయ రహదారిపై గంగవరం వైపు దూసుకెళ్లాడు. గంగవరం పోలీస్ స్టేషన్ వద్ద ఎదురుగా వస్తున్న కారును వేగంగా డీకొన్నాడు. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఆ తరువాత గంగవరం వంతెన వద్ద పలమనేరు వ్యవసాయ మార్కెట్‌కు టమోటాలు తరలిస్తున్న ఆటోను డీకొన్నాడు. ఈ ప్రమాదంలో పెద్దపంజాణి మండలం ఆకుల కొత్తూరుకు చెందిన ఆటో డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడు. వంతెన వద్ద పోలీసు వాహనం పూర్తిగా ధ్వంసమై నిలిచిపోవడంతో అగంతుకుడు పోలీసు వాహనం నుండి పరారీ అయి సమపంలోని చిగారాజుపల్లి చెరువులోనికి దూకేశాడు. విషయం తెలుసుకున్న పలమనేరు సిఐ మోహన్‌రెడ్డి, పలమనేరు ఎస్ఐ లోకేష్‌రెడ్డి తమ సిబ్బందితో కలిసి చెరువు వద్దకు చేరుకున్నారు. అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు, స్థానిక గజ ఈతగాళ్లు, యువకులు కలిసి చెరువులో నక్కి ఉన్న అగంతుకుడిని అతి కష్టంపై తాళ్ళతో కట్టి, కావడిగా మోసుకుంటూ 108 వాహనంలో పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స అనంతరం స్పృహలోకి వచ్చిన ఆగంతుకుడి వివరాలను పలమనేరు సిఐ మోహన్‌రెడ్డి తెలిపిన వివరాలు మేరకు బెంగళూరు యలహంక సమీపంలోని మారసంద్రకు చెందిన మునిరాజ్ కుమారుడు రత్నాకర్(40) ఓమిని వాహనంకు డ్రైవర్‌గా ఉంటూ పాఠశాలలకు విద్యార్థులను తరలించేవాడని తెలిపారు. భార్యపై కోపంతో, విరక్తితో సోమవారం రాత్రి ఇంటి నుండి వచ్చేసి ఎక్కడో పూటుగా గంజాయి సేవించి ఆ మత్తులోనే ఈ దురాగతానికి పాల్పడ్డారని తెలిపారు.

